ఫిబ్రవరి - 2019

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక

**ప్రధాన సంపాదకులు :**

**రెవ.డా॥ కె. జోసఫ్**

**సర్క్యులేషన్ :**

**సామ్రాట్ కొడవటికంటి**

**చందా వివరాలు :**

సంవత్సర చందా రూ. 200/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-

**చిరునామా :**

ఎడిటర్, పరిశుద్ధత
పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లౌపేట, 6వలైను
ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా
ఫోన్: 08592-231281
సెల్ : 9704255416

**బ్యాంక్ అకౌంట్ వివరాలు :**

A/c Name: **K. Joseph**

A/c No.: **10957380353**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890

## విషయసూచిక

| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| తిమోతి | కొడవటికంటి | 03 |
| నూతన జీవనము | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 05 |
| శాశ్వత రక్షణ | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 06 |
| యోకెబెదు | శ్రీమతి రేచల్ జోసఫ్ | 09 |
| మదర్ తెరీసా | బ్రదర్ కె. సామ్రాట్ | 11 |
| సాక్ష్యము | రాధిక | 13 |
| ఒక్క నిమిషం విలువ | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 15 |
| దేవుడు-సిరి | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 17 |
| బైబిలు కథలు-మోషే మామయ్య కథలు | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 18 |
| క్రొత్త కోణాలు | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | 24 |

**INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP**

**EVANGELISM**
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

**RELIEF**
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున వందనములు.

పరిశుద్ధత మాస పత్రిక ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు పాఠకులు చూపిస్తున్న అభిమానము, వారి ప్రార్థనలు మాకు ఎంతో బలాన్ని ఇస్తున్నాయి. ఈ రోజుల్లో పత్రిక రన్ చేయటం కత్తి మీద సాము లాంటిది అయినప్పటికీ, ఎంతటి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, పాఠకులను నిరుత్సాహపరచటానికి మాకు మనసు రాక ఎలాగోలా ప్రతి నెలా పత్రికను విడుదల చేస్తున్నాము. ఎప్పటికప్పుడు ప్రతి నెలా మేము పత్రిక విడుదల కొరకు ప్రభువు వైపే చూస్తున్నాము. అయితే చాలామంది పాఠకులు పత్రికను చాలాకాలంగా ఉచితంగానే పొందుతున్నారు. పత్రిక కావాలని చాలామంది ఉత్తరాల ద్వారా, ఫోన్ ద్వారా అడుగుతూనే ఉన్నారు. పత్రికను పొందే ప్రతి ఒక్కరూ సంవత్సర చందా రూ. 200/- లు పంపడం ద్వారా మేము అనేకమందికి పంపగలము. పాఠకులు దయతో అర్థంచేసుకోగలరని ఆశిస్తున్నాము. పాఠకులకు మరొక మనవి. పత్రికలో మేము ప్రచురిస్తున్న శీర్షికల గురించి మీ స్పందన కోరుతున్నాము. ఎందుకంటే మీ స్పందన ద్వారా మీ అభిరుచులకు తగిన ప్రసంగాలు, సీరియల్స్, ఇంకా మీకు నచ్చే ఆర్టికల్స్ ప్రచురిస్తాము. అలాగే బైబిల్ క్విజ్‌లో పాల్గొనటం ద్వారా మీరు బైబిల్ జ్ఞానం సంపాదించుకోగలరు. ఏది ఏమైనప్పటికీ "పరిశుద్ధత" మాస పత్రిక మీ ఆధ్యాత్మిక జీవితానికి ఎంతో ఉపయోగపడాలని మేము చాలా కృషి చేస్తున్నాము కాబట్టి, మీ యొక్క సహాయ సహకారాలను కోరుతున్నాము. ప్రభువు మిమ్మలను, మీ కుటుంబాలను దీవించును గాక!

దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాను. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచి నట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–ఎడిటర్

| సీరియల్ నంబరు | |
|---|---|

సీరియల్

# తిమోతి

13

## (అపొస్తలుడు మూడవభాగం)

- కొడవటికంటి

సబ్బాతు మరునాడు కెంక్రేయ రేవుకు వచ్చి దక్షిణవైపుగా అర్గోలీస్ కొండవైపు నడక ప్రారంభించారు. "మీరు నాజీరుగా ఎంతకాలం క్రితం ఒప్పుదల చేసుకున్నారు?" అడిగాడు అకుల. "కొరింథులో గల్లియోను సముఖం నుండి ఇంటికి వచ్చేటప్పుడు" అని చెప్పాడు పౌలు. "ఎందుకు?" అని అడిగాడు అకుల. "ప్రత్యేక కారణం ఏమిలేదు. పెంతెకోస్తు నాటికి యెరూషలేములో ఉండాలని అనుకు న్నాను. అందువల్ల ఎక్కువ ప్రార్ధనలో గడపాలని యెరూష లేములో యూద క్రైస్తవులతో అనవసర వాదనలు లేవదీయ కుండవలెనని" అని ఆగి "అయినా తల నీలాలు ఇస్తే తప్పేముంది?" అన్నాడు పౌలు. హెబ్రెడస్‌కు వచ్చినప్పుడు అక్కడ సమాజ మందిరములోని యాజకుని పిలిచి సంఖ్యాకాండము ప్రకారంగా ఆ కార్యక్రమం ముగించారు.

ఎఫెసు అనగానే ఏదో తెలియని అనుభూతి. చిన్నతనంలో తన పట్టణంలో అర్తిమాదేవి గుడి ప్రతిమ లు వెండితో చేయబడినవి. చాలామంది ఇళ్ళలో చూశాడు. అర్తిమాదేవి గుడి అని చెప్తుండేవారు బడిలో ఉపాధ్యాయు లు. ప్రపంచంలో ఏడు వింతలు ఉన్నాయని అందులో ఈ దేవత విగ్రహం తయారు చేయబడిన పద్ధతి ఒక వింత అని విన్నాడు. తాను తన జీవితంలో మొదటి సారిగా కనీసం ఒక వింత అయినా చూడవచ్చునని అనుకున్నాడు. కొరింథు నుండి ఓడ బయలుదేరే టప్పటికి ప్రయాణికులతో కిక్కిరిసి పోయింది. అసలు ఉదయాన్నే బయలుదేరాల్సిందే కాని గాలి ఎదురుగా వీస్తున్నందున్నవల్ల మధ్యాహ్నం బయలుదేరింది. ఓడ బయలుదేరిన తర్వాత కెంక్రేయ రేవులోని చెవులు చిల్లులు పడే గోల ఆగిపోయింది. ప్రశాంతంగా ఉండి. చల్లని గాలి వీస్తుంది. కొరింథులో గాలి వేడిగా ఉండేది. ఓడలో నలుగురికి ఒక గది ఇచ్చారు. నాలుగు రోజులు ప్రయా ణం. తిమోతి సేవారంభంలో పౌలుతో బయలుదేరి ఇప్పటికి దాదాపు మూడు సంవత్సరాలైంది. లోయి అవ్వ ఎలాగుందో అని అనిపించింది. అమ్మ మీద కంటే అవ్వ మీదనే బెంగ ఎక్కువ. ఇంతకాలం వదలి ఉన్నందుకు అవ్వ ఎంత బాధపడుతుందో. లుస్త్రలో బయలుదేరే టప్పుడు ఓ రెండు మూడు నెలల్లో తిరిగి వద్దామను కున్నాడు. కాని ఇప్పుడు తిరుగు ప్రయాణమెప్పుడో తెలియని స్థితి. కొరింథులో ఉన్నప్పుడు అవ్వ, అమ్మ బాగున్నారని పత్రిక వచ్చింది. ఆ పత్రిక వ్రాసిన రెండు నెలలకు తనకు చేరింది. ఈ ఈజియన్ సముద్రము ఇంతవరకు బాగుంది అంటారు. ఈ పరిధి దాటితే ఎప్పుడూ తుపానులే. అయినా ఎందుకైనా మంచిదని రాత్రివేళ ఏదో ఒక ద్వీపం దగ్గర నిలిచి, ఉదయాన్నే ప్రయాణం. కొరింథు ఇటలీని ఆసియాని కలుపుచు న్నందున ఎఫెసు గొప్ప యాత్రాస్థలం, వ్యాపార కూడలి అయినందున ఈ సముద్రంలో ఎక్కువ ఓడలు తిరుగు తుంటాయి. ప్రయాణంలో అవరోధాలు లేనందువల్లనూ, గాలి అనుకూలంగా ఉండటం వల్లనూ మూడవరోజు మధ్యాహ్నం దూరంగా పియాన్ కొండశిఖరం కనబడింది. తిమోతి గబగబ ఓడ ప్రధాన తెరచాప కొయ్యవద్దకు వచ్చాడు. ఆ కొయ్య చాలా పెద్దది. దాదాపు ముగ్గురు మనుష్యుల లావు ఉంది. దాని మీద తాడు మెట్ల మీదుగా మొదటి అర మీదకు చేరాడు. తూర్పు తట్టున్న పియాన్ కొండను చూశాడు. దాని కొన భాగాన తెల్లని గోడలతో విశాలమైన ఎఫెసు కనబడింది. దానికి ఒక మైలు దూరాన కొరిస్సుసు కొండ మధ్యభాగంలో చక్కని పట్టణం. ఆ పట్టణంలో నుండి సముద్రం వరకు ఓడలు

నడిచేందుకు కాలువ. దక్షిణ దిశగా చూస్తే ఎత్తైన తెల్లని కొండ మరొకటి కనిపించింది. దానిని నిదానించి చూస్తే అది దేవాలయమని అర్ధమవుతుంది. తిమోతి క్రిందికి దిగి ఓడలోని రెండంతస్తుల పైభాగాన నిలుచున్నాడు. అక్కడ చాలామంది ఎఫెసులో ఓడమీద చేయవలసిన పని చూస్తున్న నావికులు ఉన్నారు. తిమోతి వారిలో ఒక యౌవనస్తుని దగ్గరకు రమ్మని సైగచేశాడు. అతను అయిష్టంగానే దగ్గరకు వచ్చాడు. తిమోతి చెయ్యి చాచి అదేమిటని దక్షిణం వైపు చూపించాడు. అర్తిమాదేవి ఆలయం అని చెప్పి అతను వెళ్ళిపోయాడు. అప్పటి వరకు తన మనసులో ఉన్న భావాలన్నీ తునాతునకలై ఎటో ఎగిరి పోయాయి. అంత పెద్ద దేవాలయమా? అందుకే నేటి దేవాలయాల్లోకెల్లా గొప్పది ప్రపంచంలోని ఏడు వింతలలో ఒకటి అనుకున్నాడు. ఓడ ఒడ్డుకు చేరడానికి ఇంక ఎలాగైనా మూడు గంటలు పడుతుంది అనుకుంటూ క్రిందికి వెళ్ళటానికి మెట్లు వైపు నడిచాడు సామాను సర్దాలి అనుకుంటూ. ఓడరేవులో నుండి బయటకు వచ్చేటప్పుడు చాలా సామాను ఉన్నందున ఇద్దరు కూలి వాళ్ళతో సామాను బయటకు పట్టించారు. అకుల, ప్రిస్కిల్ల వారి ఇంటి సామాను కొరకు పౌలు బండి మాట్లాడారు. తిమోతి, పౌలు బగ్గీ మాట్లాడేటప్పుడు అక్కడి స్థలాల పేర్లు చెబుతుంటే ఇంతకు ముందు ఈ పట్టణం బాగా ఎరిగిన వాడని అనుకున్నాడు. పట్టణం నడిబొడ్డున ఒక పాఠశాల, దానిని ఆనుకొని ఒక భవంతి ఉన్నాయి. బండి అక్కడ ఆగింది. సామాను మొత్తం భవంతిలోనికి తీసికొని వెళ్ళారు. ఇంటి యజమాని పేరు తుకికు. ఆ పాఠశాల యజమాని అకులకి వేరే ఇల్లు దొరికే వరకు ఇక్కడే ఉంటారని చెప్పారు. సాయంకాలం భోజనాల తర్వాత అందరూ నిద్రపోయారు. ఉదయం నిద్ర లేచిన వెంటనే తిమోతి బయటకు ప్రయాణ మయ్యాడు. పౌలు నడవలో ఉన్నాడు. ఆయన దగ్గరకు వెళ్ళి పట్టణం చూసి వస్తానని చెప్పాడు తిమోతి. అర్తిమ గుడి దగ్గర జాగ్రత్త అని చెప్పాడు పౌలు. జేబు దొంగలు, అలగా జనం యాత్రీకులను మోసం చేస్తారు అని చెప్పాడు. అకుల, పౌలు ఇద్దరు కలిసి పట్టణంలోకి వెళ్ళారు. బాటలన్నీ రాతితోనే వేయబడి ఉన్నాయి. భవనాలు కూడా చలువరాతి మయమే.

దేవాలయం ఊరికి ఒక మైలు దూరంలో ఉన్న రహదారి అంతా యాత్రీకులతో క్రిక్కిరిసి ఉంది. అర్తిమాదేవి విగ్రహాలను చిన్న చిన్న గుళ్ళను అమ్మువారు దారి పొడుగునా ఉన్నారు. గుడికి దగ్గరగా వచ్చినప్పుడు చాలా చోట్ల స్త్రీ వేషం ధరించిన పురుషులు కనిపించారు. ఆలయం చుట్టూ పెద్ద ప్రహారీ ఇరవై అడుగుల ఎత్తు, ఇరవై అడుగుల వెడల్పు ప్రవేశ ద్వారం, అంతా ఇత్తడితో చేయబడినది. దేవి ప్రతిమ చుట్టూ పరదాలు మాత్రమే ఉన్నాయి. ఆమె విగ్రహం ముందు బలిపీఠం. మరి కొంచెం ముందుకు వెళ్తే ఆలయం. ఈ ఆలయం ద్వారానే ఎవరైనా ప్రవేశించాలి. ఆలయ గోపురం ఎత్తైనది. ఆ ఆలయం తూర్పున ఉండి ఉత్తర దక్షిణాలు పడమటి వైపున వంద అడుగుల అకాశాన్నంటే గోడలు ఉన్నాయి. కనుక దేవిని చూడాలంటే ఆలయంలో ప్రవేశించి కానుక ఇచ్చుకొని శుద్ధియై వెనుక ద్వారంలో ప్రవేశించినప్పుడు అర్తిమదేవి కనబడుతుంది. పెద్ద పూజారి వచ్చిన తర్వాత ఆమె చుట్టూ కప్పబడిన తెరలు తీసివేస్తారని చెప్పారు.

**(సశేషం)**


**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు**

| | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India<br>Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.

# నూతన జీవనము 2

2019 లో ప్రవేశించిన తరువాత ప్రసంగికులు నూతన జీవనము గురించి బోధలు ప్రపంచమంతటా బోధింప బడినవి ఇంకా బోధించుచునే వున్నారు. అయితే క్రైస్తవుల మైన మనమందరము నూతనమైన జీవనములో అనగా క్రీస్తులో వున్నామా అని పరీక్షించుకుంటే మనకు తెలుస్తుంది.

మనము నూతన జీవనము అనగా రూపాంతరము పొందిన జీవనములో ఉన్నామా లేక ప్రాచీన స్వభావము గల పాప సంబంధిగా వున్నామా? అంటే ఎఫెసీ 4:25 నుండి చూచినట్లయితే (1) "అబద్ధమాడుట మాని ప్రతి వాడు తన పొరుగువానితో సత్యమే మాట్లాడవలెను" (2) సమయాన్నిబట్టి కోపపడవచ్చు గాని ఆ కోపములో పాపముండకూడదు. అసలు సూర్యాస్తమయములో మీ కోపము అస్తమించి పోవాలి. (3) సాతానుడికి మనలో చోటివ్వక దొంగతనము మానవలెను. (4) లంచాలు, కట్నాలు, దురాక్రమణలు మాని కష్టపడి డబ్బు సంపాదించి అవసరతలో ఉన్న వారికి సహాయము చేయవలెను (5) దుర్భాషలు (బూతు మాటలు) మాని మనుష్యులకు మేలు కలిగించే మాటలు పలుకవలెను. (6) దేవుని పరిశుద్ధాత్మను దు:ఖపరచకూడదు సకలమైన దుష్టత్వము మాని ఒకని యెడల ఒకడు అనురాగము కలిగి క్రీస్తు మనలను క్షమించిన విధముగా మనమును ఒకరినొకరు క్షమించు కొనవలెను. (7) ప్రేమ కలిగి నడుచుకొనవలెను క్రీస్తు మనలను ప్రేమించినట్లుగా మనము కూడా ఒకరినొకరు ప్రేమించవలెను. (8) జారత్వము, అపవిత్రత, విగ్రహారాధన, లోభము ఉండకూడదు ఇది పరిశుద్ధులకు తగనిది.

వ్యర్థమైన మాటలవల్ల ఎవడును మిమ్మును మోసపరచ కుండా మెలకువతో ఉండవలెను. నిష్ఫలమైన అంధకార క్రియలను మాని వెలుగు సంబంధులముగా నడుచుకొన వలెను.

పైన చెప్పబడిన సంగతులను ఆచరించుటయే నూతన జీవితము వారే క్రీస్తు రాజ్యమునకు వారసులు. ఈ విధముగా జీవించుట మనుష్యులకు కష్టము, అసలు అసాధ్యమే అని పౌలుగారు చెప్పారు అయితే మనకు సాధ్యము చేయుటకే ప్రభువు మనవాకిట నిలువబడి ఉన్నాడు. మనుష్యులకు అసాధ్యము దేవునికి సాధ్యము. ఇక జీవించువాడను నేను కాదు క్రీస్తే నాయందు జీవించుచున్నాడు అని పౌలు గారు చెప్పారు. అందుకే పౌలుగారు ఎన్నో శ్రమలు భరించారు (2కొరింథీ 12:10). ఈ శ్రమలే పౌలు యొక్క నూతన జీవనము. ప్రభువు లోనికి రాక పూర్వము హింసకుడు, దూషకుడు క్రైస్తవులను విపరీతముగా హింసించి చంపించే వాడు. పరిసయ్యుడిగా, పెద్దగా వుండి హాయిగా జీవితము జీవించిన వాడు. ప్రభువును విశ్వసించిన తరువాత శ్రమల జీవితం, దుర్భరమైన శ్రమల జీవితము. యేసు నామమును బట్టి బోధించిన వారిని చిత్రహింసలు చేసి చంపినవాడు, ప్రభువును అంగీకరించిన తరువాత ప్రభు కొరకు అత్యధిక మైన శ్రమలు అనుభవించి ఆఖరికి యేసు కొరకు చంపబడి నాడు. ఇదే క్రీస్తులో నూతనజీవితము. క్రీస్తు కొరకు క్రీస్తులో జీవించుటే నూతన జీవితము. 'క్రీస్తు యేసు సంబంధులు శరీరమును దాని ఇచ్ఛలతోటి దురాశల తోను సిలువ వేసి యున్నారు' (గలతీ 5:24). శరీర కార్యములు అనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, వ్యభిచారము, ద్వేషములు, కలహము, మత్సరము, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు (గలతీ 5:19–22). ఈ శరీర కార్యములను చంపి ఆత్మీయంగా జీవించుటే నూతన జీవనము.

**(ఇంకా ఉంది)**



# శాశ్వత రక్షణ

రెవ.డా॥ కె.జోసఫ్

అన్ని బహుమానములకు మించిన బహుమానముగా తన ఏకైక కుమారుని శరీరధారిగా మన కొరకు పంపుటకు వెనుదీయని దేవుడు ఆయనతో పాటు సమస్తమును మనకు అనుగ్రహించును. ఆ సమస్తము క్రీస్తుతో సమానమైనది కాదుగాని క్రీస్తులోనే గుప్తమైయున్నవి (రోమా 8:31, కొలస్సి. 2:3,11). ఆ తరువాత వచనాలు రోమా 8:32–34 నేరము నుండి, శిక్ష నుండి విడుదల గురించి చెప్తున్నాయి. ఏ న్యాయస్థానము ముందు మనము నీతి మంతులుగా తీర్చబడ్డామో దానికి దేవుడే న్యాయాధిపతి. ఎవరైనా దేవుడు ఏర్పరచుకొనిన వారి మీద నేరము మోపితే వారిని నీతిమంతులుగా తీర్చిన న్యాయాధిపతియైన దేవుని ఎదుర్కోవాలి. మానవులుగాని, సహోదరుల మీద నేరము మోపే సాతానుడుగాని ఆ పని చేయలేడు. మన పాపముల నిమిత్తము, సర్వసృష్టి పాప పరిహారము నిమిత్తము దేవాది దేవుడు కోరే షరతులన్నింటిని ఆయనకు సంతృప్తి కలిగించే విధంగా ప్రభువైన యేసు నెరవేర్చి తగిన శిక్ష తన శరీరమందు అనుభవించాడు (రోమా 8:3,4). ఇప్పుడు యేసుక్రీస్తు మన కొరకు ఉత్తరవాదిగా, మన ప్రతినిధిగా దేవుని న్యాయస్థానంలో నిలిచియున్నాడు (1యోహా. 2:1–3). కాబట్టి దేవుడు ఏర్పరచుకొని, నీతిమంతులుగా తీర్చిన వారిపై నేరాలు మోపినవారు ఓడిపోవలసిందే. ఆఖరిగా మృత్యుంజయుడై లేచిన మహిమగల మన ప్రభువు ఇప్పుడు దేవుని కుడిపార్శ్వమున వుండి మన కొరకు ఎడతెగక విజ్ఞాపన చేయుచున్నాడు (రోమా 8:34). ఈ విధంగా క్రీస్తు దేవుని కుడిపార్శ్వమందు నిలువబడి మన సంపూర్ణ రక్షణ కార్యక్రమమును నిర్వహిస్తున్నాడు (హెబ్రీ. 7:25). ఈ రక్షణ కార్యక్రమము మన ఆత్మ తిరిగి జన్మించటంతో ప్రారంభమై జీవాత్మ (జీవుడు) రూపాంతరము చెంది, శరీరము మహిమ శరీరముగా పునరుత్థానమగుటతో పూర్తవుతుంది.

యోహాను 17లో క్రీస్తుయేసు తండ్రికి చేసిన విజ్ఞాపన ఏమిటంటే, మనము సాతాను నుండి రక్షింపబడి, సత్యముచేత పవిత్రపరచబడి, తాను ఎక్కడ ఉండునో మనమును అక్కడ ఉండాలని తండ్రిని కోరుకున్నాడు. రోమా 8చివరి వచనాలలో ఏర్పరచుకొనబడిన వారిని పిలువబడిన విశ్వాసులను, యేసు ప్రేమ నుండి ఏ పరిస్థితులుగాని సృష్టించబడిన ఏదీ కూడా వేరు చెయ్యలేదని పౌలు విజయోత్సాహముతో వివరించాడు. ఆయన ప్రేమ మన యందు సంపూర్ణమగుచుండగా మనము పరిపక్వమగుచున్నాము (1యోహా. 4:12). యేసు ప్రేమ నుండి మనలను ఎవరూ వేరు చేయలేరు అనునది సత్యము (యోహా. 13:1; 15:9). మన క్రైస్తవ జీవితంలో ఏమి సంభవిస్తున్నప్పటికీ దానితో ఏమి సంబంధం లేకుండానే మనము ఆయన ప్రేమలో నిలిచియుండవచ్చు. రోమా 8:35,38,39లో చెప్పబడిన ప్రకారం శ్రమకాని, బాధకాని, హింసలుకాని, కరువు, వస్త్రహీనత, ఉపద్రవము, ఆఖరికి మరణమైనను క్రీస్తు ప్రేమ నుండి మనలను వేరు చేయలేవు. ఈ శ్రమలన్నీ ఆది నుంచి దేవుని ప్రజలకు జరుగుతూనే వున్నాయి. అయినా అవి మనలను జయింపలేవు. మనలను క్రీస్తు ప్రేమ నుండి వేరు చేయనూ లేవు. మనలను ప్రేమించు చున్న వాని శక్తిని బట్టి మనము మహా విజయులము. దేవునికి స్తోత్రము! హల్లెలూయా. ఎన్నో శతాబ్దాలుగా విశ్వాసులు, దేవుని ప్రేమించిన వారు, క్రీస్తు కొరకు హింసను భరించి హత సాక్షులైపోయారు. 'మరణము' (ఖడ్గము) వారిని క్రీస్తు ప్రేమ నుండి వేరుచేయలేక పోయింది. అంటే మరణమే ఓడి పోయిందన్నమాట. ఇప్పటి కాలంలో కూడా ప్రపంచంలో క్రీస్తు కొరకు హతసాక్షులుగా మరణిస్తున్న వారు సంవత్సరానికి

సుమారు లక్షాయాభై వేలమంది. వారందరూ కార్చిన రక్తము ద్వారా వెలువడుతున్న విజయ ధ్వని కేకలు 'మమ్ములను ప్రేమించెడి వాని ద్వారా మేము జయించిన వారము' అనే విజయనాదము కేకలు పైకి వెళ్తున్నాయి. క్రీస్తునందు విశ్వసించుట మాత్రమేగాక ఆయన పక్షంగా శ్రమపడుటయు ఆయన పక్షంగా మనకు అనుగ్రహింప బడినది. పౌలు కూడ ఆయన పొందిన శ్రమలలో మహిమపరచబడ్డాడు (రోమా 5:3; 2కొరింథీ. 12:9) రోమా 8వఅధ్యాయం ముగింపులో వ్రాయబడిన ఈ అద్భుతమైన ఉత్సాహపరచే, ఆదరణకరమైన వాక్యాలు గమనించండి. "మరణమైనను, జీవమైనను, దేవదూతలైనను ప్రధానులైనను, ఉన్నవియైనను, రాబోవునవి అయినను, అధికారులైనను, ఎత్తయినది అయినను, లోతైనది అయినను, మన ప్రభువునందలి దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాప నేరవని రూఢిగా నమ్ముచున్నాను. పరిశుద్ధాత్మ దేవుడే సృష్టినంతటిని గాలించి, ఏర్పాటు చేసుకొని, పిలువబడి, నీతిమంతులుగా తీర్చబడిన వారిని దేవుని ప్రేమనుండి వేరుచేసేది సృష్టిలోనే లేదని పౌలుచేత పలికించారు.

### 1యోహాను 5:6-13

ముందు చెప్పబడిన వివరములు కొన్ని మరల ఈ భాగములో చెప్పబడినను వాటిని పరిశీలించుట మనకు మంచిది. యోహాను 20:30లో యేసే రక్షకుడని దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును నమ్మి ఆయన నామమునందు జీవము పొందునట్లు వ్రాయబడినవని యోహాను భక్తుడు వ్రాశాడు. మరియు మీ సంతోషము సంపూర్ణమగుటకై ఈ సంగతులు వ్రాయుచున్నామని 1యోహాను 1:4లో వ్రాయబడినది. ఇప్పుడు అపొస్తలులు వ్రాసినవి జాగ్రత్తగా పరిశీలించుదాము. సత్యమైన ఆత్మ యేసే రక్షకుడని సాక్ష్యం చెప్తుంది (1యోహా. 5:6). ఆత్మ యొక్క సాక్ష్యమే దేవుని యొక్క సాక్ష్యము. మనము మనుష్యుల సాక్ష్యము నమ్ముచున్నాము గదా! మరి దేవుని సాక్ష్యము అంతకంటే గొప్పది కాదా! తన (దేవుని) కుమారునియందు విశ్వాసము ఉంచిన వాడు తనలోనే ఈ సాక్ష్యము కలిగియున్నాడు (1యోహా. 5:9,10). విశ్వసించనివాడు (నమ్మనివాడు) దేవుని అబద్ధికునిగా చేయుచున్నాడు. ఎందుకనగా కుమారుని గూర్చి సత్యవంతుడగు దేవుడు ఇచ్చిన సాక్ష్యము అతడు నమ్మలేదు (1యోహా. 5:9,10; రోమా 8:16). దేవుని యొక్క సాక్ష్యము ఏమనగా దేవుడు మనకు నిత్యజీవము దయచేసెను. ఈ జీవము ఆయన కుమారునియందు ఉన్నది (11వ). దేవుని కుమారుని అంగీకరించువాడు జీవముగలవాడు. దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవము లేనివాడే (12వ). 9-12 వరకు వ్రాయబడిన వచనములు దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలుసుకొనునట్లు వ్రాయబడినవి (13వ). దేవుడు తన కుమారుని గురించి ఇచ్చిన సాక్ష్యము అనగా నిత్యజీవము తన కుమారునియందు వున్నది అను సత్యము మనము నమ్మవలసినదిగా పై సంగతులు వ్రాయబడినవి. కాబట్టి విశ్వాసులుగా క్రీస్తును కలిగియున్న మనము నిత్యజీవములో భద్రపరచబడియున్నామని చెప్పుటకు దేవుడు తన కుమారుని గూర్చి ఇచ్చిన సాక్ష్యమే ఆధారము. కాని మన పరిస్థితులు కాదు.

క్రీస్తు యొక్క మూర్తిత్వము గురించి మరల నొక్కి చెప్పవలెనని తలంచుచున్నాను. 1యోహాను 5:11 వచనంలో "ఆ సాక్ష్యము", "ఈ జీవము" అనే మాటలను గమనించాలి. "ఆ" లేక "ఈ" అనే మాటలు భాషా వాచకములు. "ఆ సాక్ష్యము" అనగా ఒక ప్రత్యేకమైన సాక్ష్యమును గూర్చి, "ఈ జీవము" అనగా ఒక ప్రత్యేకమైన జీవముగూర్చి నొక్కి చెప్పుచున్నదన్న మాట! దేవుడు తన కుమారుని మనకు అనుగ్రహించెను. అంటే కుమారునితో పాటు కుమారుని యందు ఉన్నవన్నీ కూడా మనకు అనుగ్రహించాడన్న మాట. మన భారతదేశంలో పెండ్లి కుమార్తె పెండ్లి కుమారుని ఇంటికి వెళ్ళిందంటే ఆమెతో పాటు ఆమెకున్న ఆస్తిపాస్తులన్నీ భర్తకు సంక్రమిస్తాయి. లేక ఎవరైనా మనకు ఒక ప్యాకేజీని మంచి విలువైన కవరులో పెట్టి ఇచ్చినట్లయితే కవరుతోపాటు ఆ ప్యాకేజీలో వున్నవన్నీ మనకే సంక్రమిస్తాయి. అదేవిధంగా కుమారుని పొందిన మనము కుమారునితోపాటు కుమారునిలో వున్న నిత్యజీవము కూడా పొందుతాము(1యోహా. 1:4). అసలు యేసుప్రభువే తనను గూర్చి తాను చెప్పుకున్న సాక్ష్యం ఏమంటే "నేనే పునరుత్థానమును జీవమునై ఉన్నాను" (యోహా. 11:25). యోహాను 14:6లో కూడా నేనే జీవమును అని చెప్పాడు. "నేనే" అంటే నేను తప్ప ఇంకెవరూ లేరని తానే జీవమునకు ఉనికి అని అర్థం. కొలస్సీ. 3:4లో పౌలు "మనకు జీవమైయున్న యేసు" అని వ్రాశాడు. అంటే మూర్తి

అయిన క్రీస్తే మనకు జీవమని భావము. ఇప్పుడు మనము 1యోహా. 1:2లో యోహాను భక్తుడు చెప్పిన గొప్ప సాక్ష్యమును చూద్దాం. అదేమంటే ఆదియందు దేవుని వద్ద వున్న వాక్యమును వారు (శిష్యులు) కన్నులారా చేతులతో తాకి చూశారు, నిదానించి కనుగొన్నారు. చెవులతో విన్నారు. "ఆదియందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను (యోహాను 1:1). వాక్యము దేవుడైయుండెను. ఆ వాక్యమే శరీరధారిగా (యేసుక్రీస్తు) మన మధ్య నివసించెను (యోహాను 1:14). తండ్రితో వున్న నిత్యజీవము మన మధ్య యేసుక్రీస్తుగా ప్రత్యక్ష మైనది. ప్రత్యక్ష సాక్షులైన శిష్యులు వినినది, నిదానించి చూచినది, చేతులతో తాకినది ఈ నిత్యజీవమైన యేసునే.

మనము తిరిగి జన్మించినపుడు క్రీస్తు మనలోనికి ప్రవేశించియున్నాడని మనమందరము నమ్ముచున్నాము. యోహాను 3:6లో చెప్పిన విధంగా మన ఆత్మ, పరిశుద్ధాత్మ ద్వారా తిరిగి జన్మించినపుడు మనకు జీవమైన క్రీస్తు మనలో ప్రవేశించాడని అర్థము. కనుకనే "కుమారుని కలిగినవాడే (అంగీకరించువాడే) జీవము గలవాడు అని యోహాను భక్తుడు వ్రాశాడు (యోహాను 2:1; 5:12; 3:2-6; 14:20, 2కొరింథీ. 13:5, గలతీ. 2:20, ఎఫెసీ. 3:17, కొలస్సీ. 1:27). "దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలుసుకొనునట్లు ఈ సంగతులు వ్రాయుచున్నాను" అని యోహాను భక్తుడు 1యోహా. 5:13లో తెలియజేశాడు.

గ్రీకు భాషలో జ్ఞానము అను విషయము తెలుపుటకు చాలా పదాలు వున్నాయి. ఈ పదాలన్నంటిని తెలుగు భాషలో "తెలుసుకొనుట" లేక "ఎరుగుట" అనే మాటలోనికి తర్జుమా చేయబడినవి. 1యోహా. 5:13లో వాడబడిన "తెలిసికొనునట్లు" అని వ్రాయబడిన మాటకు "స్థిరమైన అంతరంగ జ్ఞానము" అనగా క్రీస్తు యేసుని కలిగిన మనము "పోగొట్టుకొనని జీవము" అంటే నిత్యము ఉండే జీవము గలవారమని తెలుసుకొనునట్లు అని అర్థము. ఈ నిత్యజీవము (ఎల్లప్పుడూ ఉండే జీవము) స్థిరమైనది. దాని నుండి మనము వేరు చేయబడము. మన జీవము క్రీస్తుతో కూడ దాచబడి ఉన్నది (భద్రపరచబడియున్నది). ఇది సత్యము. ఈ గొప్ప సత్యమునందు నమ్మకం వుంచి ఆనందించండి, ఉజ్జీవము పొందండి. ఆఖరిగా తన పత్రికను సంక్షిప్త పరుస్తూ యోహాను భక్తుడు ఈలాగు వ్రాస్తున్నాడు. మనము సత్యవంతుడైన వానిని ఎరుగవలెనని దేవుని కుమారుడు వచ్చి మనకు వివేకము అనుగ్రహించియున్నాడని ఎరుగుదుము. మనము దేవుని కుమారుడైన యేసుక్రీస్తునందున్న వారమై సత్యవంతుని యందున్నాము. ఆయనే నిజమైన దేవుడును నిత్యజీవమునై యున్నాడు (1యోహాను 5:20). కనుక మనకు ఇంతవరకు అర్థమైనది ఏమంటే నిత్యజీవమనునది మన విశ్వాసము ద్వారా దేవుని కృపచేత దైవ వరంగా (దానముగా) ఇవ్వబడినదేగాని క్రియల వలన కాదని స్పష్టమైనది (ఎఫెసీ. 2:8). ఇప్పుడు మనము విశ్వాసులైన వారి యొక్క రక్షణ పూర్తి భద్రత (శాశ్వత భద్రత) కలిగియున్నది అనే విషయాన్ని అను మానించి తప్పు త్రోవపట్టించే కొన్ని ముఖ్యమైన అంశాలను పరిశీలిద్దాము. రెండు ముఖ్యమైన సత్యముల విషయంలో అపార్థం జరుగు చున్నది. "పరలోకరాజ్యము", "నిత్యజీవము". రక్షింపబడినవారు పునరుత్థానములో మొదట పరలోకరాజ్యము, తరువాత నిత్య జీవములో ప్రవేశిస్తారు అని సరిగా గ్రహించకపోవుట.

**1. "నిత్యజీవము - పరలోకరాజ్యము" :** అను ఈ రెంటిని గూర్చి సరైన వివరణ తెలుసుకోలేక ఒకదానికి ఇంకొకటి కలిపి బోధించుట. ముందు మొదటి దాని గురించి ఆలోచిద్దాం.

**2. నిత్యజీవము :** ఇది క్రియల వలన ఏ మాత్రము కాదు. విశ్వాసము ద్వారా కృపచేతనే పొందుచున్నాము అనే సత్యము సరిగా గ్రహించకపోవడం.

నిత్యజీవమనగా మానవుడు పొందే ఒక స్థితి. దీనిని మన విశ్వాసమునుబట్టి దేవుని కృపవలన వరముగా పొందుచున్నాము. రక్షించబడిన వారందరూ రక్షణ పొందిన క్షణమే ఈ స్థితిని పొందుతారు. ఈ విషయము ముందు వ్రాసిన వాక్యాలలో విశదపరచబడింది. దీనికి అంతము లేదు. ఇది "పరలోక రాజ్యము" కాదు. పరలోకరాజ్యములో జరిగే సంగ తులు నిజ్యజీవములో జరుగుతాయని, నిత్యజీవములో జరిగేవి పరలోకరాజ్య (వెయ్యేండ్ల) పరిపాలనలో జరుగుతాయని బోధ జరుగుతుంది. అందుకే గందరగోళ పరిస్థితి ఏర్పడింది. నిత్యజీవమును పరలోకరాజ్యముగా బోధించుట వలననే విశ్వాసులకు తికమక జరుగుతుంది. ఈ నిత్యజీవము అనేది రాజ్యము కాదు. ఇది ఒక స్థితి.

**(ఇంకావుంది)**

స్త్రీల విభాగము

# యోకెబెదు


శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

యోకెబెదు పేరు పరిశుద్ధ గ్రంధంలో రెండుసార్లు మాత్రమే వుంది. (నిర్గమ 6:20, సంఖ్య 26:59) యోకెబెదు లేవి కుమార్తె. ఆమె భర్తపేరు అమ్రాము. ఇశ్రాయేలీయులను ఐగుప్తు చెరనుండి విడిపించి నడిపించిన గొప్ప నాయకుడైన మోషేకు తల్లి - యోకెబెదు. ఆమెకు మోషే కంటే ముందుగా మిర్యాము అను ఒక కుమార్తె, అహరోను అను ఒక కుమారుడు ఉన్నారు. ఆమె మోషేను కనిన దినాల్లో ఫరో కఠినమైన శాసనం ఒకటి అమల్లో వుంది. అది హెబ్రీ స్త్రీలకు పుట్టిన ప్రతి మగపిల్లను చంపాలనే ఆజ్ఞ (నిర్గమ 1:16). మంత్రసానులైన షిఫ్రా, పూయా దేవునికి భయపడి పుట్టిన మగ శిశువులను బ్రతుకనియ్యగా హెబ్రీయులలో పుట్టిన ప్రతి కుమారుని నదిలో పారవేయమనే మరొక ఆజ్ఞ ఇవ్వబ డింది (నిర్గమ 1:22). అప్పుడే, ఆ భయంకరమైన కాలంలోనే యోకెబెదుకు మోషే పుట్టాడు.

యోకెబెదు ఈ భయంకరమైన పరిస్థితిలో తన చిన్న కుమారుని కొరకు ఎన్ని కష్టాలు పడిందో ఊహించడం కష్టం. సైనికుల కంటబడ్డ చంటిబిడ్డని తల్లుల చేతుల్లోనుండి బలవంతంగా లాక్కొని చంపుతుంటే, నరుకుతుంటే చిన్న బిడ్డల ఏడుపులూ, తల్లుల ఆక్రందనలూ వింటూ గడిపిన భయంకర క్షణాల్లో తన బిడ్డ ప్రాణం కాపాడుకోవడానికి ఆమె చేసిన ప్రయత్నాలెన్నో వుండి వుంటాయి. సామానుల గదుల్లో ను, వంట యింటి గిన్నెల్లోను దాచిపెట్టిందేమో! నిద్రలేని రాత్రులెన్ని గడిపిందో! రేయి మొదటిజామునే (విలాప 2:17) కాక రేయంతా మేల్కొని ప్రార్థించిందేమో! మూడు నెలలకే గొంతు పెంచిన తన కొడుకుని ఇక దాచిపెట్టలేని పరిస్థితిలో దేవుని మీద సంపూర్తిగా భారంపెట్టి, విశ్వాసంతో ఒక జమ్ముపెట్టె తీసుకొని దానికి జిగట మన్నును, కీలును పూసి అందులో ఆ పిల్లవానిని పెట్టి ఏటి ఒడ్డున జమ్ములో దానిని వుంచింది. (నిర్గ 2:3) ఏమి జరుగుతుందో చూడ్డానికి వాని అక్క మిర్యామును అక్కడ ఉంచింది. యోకెబెదు నిరంతర ప్రార్ధన, ధృడమైన విశ్వాసం, ధైర్యం ఈ సాహసానికి ముంద డుగు వేయించింది. ఎవరైనా చూసి అక్కడే చంపేస్తారేమో అనే సందేహం, భయాందోళనలు ఆమెను బాధ పెట్టలేదేమో! ఆమె విశ్వాస సహితమైన ప్రార్ధనలే ఆమెకు బలం. అందుకే అంత ధైర్యంగా తన ముద్దుల కుమారుని నీళ్ళల్లో వదిలేయ గలిగింది. ఆమె ప్రార్ధనలు ఫలించి, ఆమె విశ్వాసం బలపడి ఆ కుమారుడు ఫరో కుమార్తె అయిన యువరాణి కంటిలో పడ్డాడు. అంతేకాదు “హెబ్రీ స్త్రీలలో ఒక దాదిని పిలుచుకొని వత్తునా” అని మిర్యాము అడిగినపుడు తన తల్లినే పిలుచుకొని వచ్చింది. యోకెబెదుకు ఆ బిడ్డను అప్పగించి, “నాకొరకు ఈ బిడ్డను పాలిచ్చి పెంచుము” అని ఆ యువరాణి అనిన పుడు తనే ఆ బిడ్డకు తల్లినని తెలియ కుండా జాగ్రత్తపడి తన కుమారుని తన కౌగిట్లో చేర్చుకుంది. అమితానందంతో తన బిడ్డను తన గుండెలకు హత్తుకొని ఇంటికి తీసుకొనిపోయి ఉండవచ్చు. తను నమ్మిన దేవుడు నమ్మదగినవాడని, ఆయనను నమ్మినవారిని ఎన్నడు సిగ్గుపరచడని అనుభవ పూర్వకంగా తెలుసుకున్న ఆ తల్లి ఎంతో ఆనందంతో దేవుని స్తుతించి వుండవచ్చు. ప్రార్థించి సాధించిన తల్లి విశ్వాస జీవితం అహరోను,


మిర్యాములు చూస్తూనే ఉన్నారు. అప్పటికి మిర్యాముకు ఏడు సంవత్సరాలు అహరోనుకు మూడు సంవత్సరాలని ఇతర గ్రంధాల నుండి తెలుసు కోవచ్చు. అంత చిన్న వయసునుండే తల్లినుండి నేర్చుకున్న పాఠాలు వారిలో బాగా హత్తుకొని పోయాయి. ఇప్పుడు మోషే కూడా తల్లి ఒడికే చేరి ఉగ్గుపాలతోనే నేర్చుకొంటు న్నాడు. ఏ తల్లి అయినా తన బిడ్డలకు తనలోని గుణగణాలనే నూరిపోయగలదు. అవి మాత్రమే వారిలో ఇమిడి పోగలవు. అంతకంటే అధికంగా ఆమె ఏమీ చేయలేదు. యోకెబెదు అదే చేయగలిగింది. అంత మంచి గుణాలు కలిగిన తల్లిని కలిగి ఉండడం ఈ బిడ్డలకు ఎంత ఆశీర్వాద కరం! ఆమె లోని విశ్వాసం, ప్రేమ, పట్టుదల, ధైర్యం, ఓర్పు, చురుకుదనం చిన్నతనం నుండే బిడ్డలు నేర్చుకుంటూ వున్నారు. అందుకే వారు ముగ్గురూ దేవుని సేవకులైనారు. ఎవరో ఒకరిని దేవుని సేవకు ఇవ్వాలని ఆమె తలంచలేదు. తన బిడ్డలు ముగ్గురూ ఆయన సేవకే అంకితమగునట్లు సంపూర్ణ సమర్పణ కలిగినవారుగా వుండునట్లు తన నడవడినే సరిచేసు కుంది. దేవుడే వారి విశ్వాస సమర్పణలను చూచి ఏర్పాటు చేసుకొన్నాడు.

"మిమ్మును నడిపించుటకై మోషే, అహరోను మిర్యాము లను పంపించితిని", మీకా 6:4లో చెప్తున్నాడు. జమ్ము పెట్టెలో దొరికిన బిడ్డను చూచి వీడు హెబ్రీయు లలో ఒకడని ఫరో కుమార్తె చెప్పగానే (2:6) నీకొరకు ఈ పిల్లవాని పెంచుటకు నేను వెళ్ళి హెబ్రీస్త్రీలలో ఒక దానిని పిలుచుకొని వత్తునా? (2:7) అని యువరాణితో ఏడేళ్ళ మిర్యాము అడగడం విచిత్రంగానే ఉంది. అది ఆమెకు తల్లి ద్వారా వచ్చిన ధైర్యమూ, విశ్వాసమూ ఇశ్రాయేలీయు లను నడిపించుటలో మోషే, అహరోనులకు ఎంతో సహాయ కారిగా, ప్రవక్తిగా ఉండి తంబురను, చేతపట్టుకొని స్త్రీలందరు తంబుర తోను నాట్యముతోను, పాటలుపాడుచు నడిపించిన స్త్రీ మిర్యాము (నిర్గ 15:20). తన ప్రజలను శత్రువుల నుండి రక్షించి సముద్రమును పాయలుగా చేసి ఆరిననేలపై నడిపించిన దేవుని స్తుతించి ఘనపరచింది – ఇంత భక్తి, విశ్వాసమూ, త్యాగమూ తల్లి వలన అలవడిన వనుటలో సందేహం ఏముంది?

ఇశ్రాయేలీయులను నడిపించిన గొప్ప నాయకుడు మోషే! అయినా మోషే నత్తివాడైనందున అహరోను మోషే నోటికి నోరుగా నుండి మోషేకు బదులుగా జనులతో మాటలాడి వారిని నడిపించాడు. "నేను నీ నోటికి, అతని నోటికి తోడైయుండి మీరు చేయవలసిన దానిని బోధింతును" అని యెహోవా సెలవిచ్చెను (నిర్గమ 4:15). యెహోవా – మోషేను ఎదుర్కొనుటకు అరణ్యము లోనికి వెళ్ళుమని అహ రోనుతోచెప్పగా అతడు వెళ్ళి దేవుని పర్వతమందు అతనిని కలుసుకొని అతనిని ముద్దు పెట్టుకొనెను (4:27) అపుడు మోషే యెహోవా చెప్పినదంతయు అహరోనుకు చెప్పాడు. అహరోను కర్రను పడవేయగానే అది సర్పమాయెను (నిర్గ 7:10) అహరోను ఐగుప్తు జలములమీద తనచెయ్యి చాపెను. అప్పుడు కప్పలు ఎక్కి వచ్చి ఐగుప్తు దేశమును కప్పెను (8:6). అహరోను తన కర్రను పట్టుకొని చెయ్యి చాపి ఆ దేశపు ధూళిని కొట్టినపుడు పేలు మనుష్యుల మీదను జంతువుల మీదను ఉండెను (8:17). ఈలాగు చాలా అద్భుతాలు అహరోను ద్వారానే జరిగాయి. కోరహు, దాతాను, అబీరాములు అహరోను యాజకత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినపుడు యెహోవా అహరోను యాజకత్వమును స్థిరపరిచాడు. దానికి సూచనగా అహరోను కర్ర చిగిర్చి, పువ్వులు పూచి, బాదము పండ్లు గలదాయెను. అది శాసనముల యెదుట నుంచబడింది (హెబ్రి 9:4). చిగురించిన అహరోను చేతికర్ర మందసములో నుంచ బడినట్లు కనబడుతూ ఉంది. ఇంతగా దేవుడు ఏర్పరచు కొనిన అహరోను భక్తి విశ్వాసములు చిన్నతనము నుండి తన తల్లి దగ్గరనుండి నేర్చుకొనినవే!

మోషే ఇశ్రాయేలీయులను ఐగుప్తు చెర నుండి విడిపించి వాగ్దాన భూమిలోనికి నడిపించాడు. ఇశ్రాయేలీయుల సణుగులు, విసుగులు సహించి దేవునితో ముఖాముఖిగా మాట్లాడుచు దేవుని చిత్త ప్రకారం వారిని సంతృప్తి పరుస్తూ

**...మిగతా 19వ పేజిలో**



బ్రదర్ కె.సామ్రాట్

# మదర్‌తెరీసా

28 ఫిబ్రవరి, 1949 సాయంకాలం మదర్ తెరీసా వచ్చి ఆ మేడగదిలో ప్రవేశించింది. ఆమెతో పాటు చారుమా అనే విధవరాలు కూడా వచ్చింది. లొరెటో స్కూల్లో మదర్ పని చేసేటప్పుడు చారుమా మదర్‌కి వంట చేసి పెట్టేది. మదర్ అంటే ఆమెకు పంచప్రాణాలు. ఆమె మదర్ మేడ గదిని ఆక్రమించుకున్నారు. ఉదయాన్నే నాలుగున్న రకల్లా లేవడం, ఆరుగంటలకల్లా ధ్యానం, ప్రార్థనలు, టిఫిన్ ముగించుకొని బడికి వెళ్ళి పిల్లల్ని చూచుకొని అక్కడ నుండి మురికి వాడల్లోకి వెళ్ళి నిరుపేదల మధ్య సేవచెయ్యడం ఆమె దినచర్య. అయితే ఒక్కతే అంత భారమైన పనిచెయ్యడం, అవసరతలోనున్న వారందరి దగ్గరకు వెళ్లడం అసాధ్యము అనిపించింది. ఈ విషయంలో దేవుని ప్రార్ధించేది. గదిలో ఒక బెంచి, ఒక పాతపెట్టె, ఒక కుర్చీ, ఒక చిన్న పాత బీరువా మాత్రం వున్నాయి. బెంచీ మీద తన పుస్తకాలను పెట్టుకుంది. బీరువా మీద బైబిల్ గ్రంథాన్ని, మేరిమాత విగ్రహాన్ని పెట్టుకుంది. కొన్ని రోజుల వరకు ఆమె క్రిందనే పడుకుంది. అది చూచిన లొరిటె సిస్టర్స్ ఆమెకు ఒక పరుపును పంపించారు. ఒంటరిగా మొదలైన సేవ భారమనిపించేది. సాయంకాలం అలసిపోయి తన గదికి వస్తే కనీసం పలకరించే వాళ్ళు కూడా లేకుండాపోయారు. కొన్నిసార్లు తినడానికి ఏమీ ఉండేదికాదు. అలాగే పస్తులు పడుకొనేది. మరీ ఆకలి బాధకు తట్టుకోలేక పోయినప్పుడు, నెమ్మదిగా మెట్లుదిగి గోమ్స్‌ను అడిగేది. ఒంటరితనం ఆమెను కృంగదీసేది. ఆకలి బాధ నిరుత్సాహపరిచేది. ఒకరోజు ఉదయాన్నే సెయింట్ మేరీస్ పూర్వ విద్యార్థిని అయిన సుభాషిణిదాస్ తలుపు తట్టి నిలుచుంది. మదర్ తెరీసా ఆశ్చర్యంతో ఆమెను చూసి పిల్లలకు చదువు చెప్పాలని, పేద రోగులను రక్షించ మని ప్రోత్సహించేది. మదర్ తెరీసా స్థాపించిన క్రొత్త జీవితంలో తను కూడా పాలిభాగస్తురాలిగా కావాలని నిశ్చయించుకొని వచ్చినట్లు సుభాషిని చెప్పింది. మదర్ తెరీసా ఆమెను వారించి, ఆ కఠినమైన జీవితానికి నీవు సిద్ధముగా వున్నావా అని అడిగింది. సుభాషిణి తను అంతా తెలుసుకుని ఎంత కష్టమైనా భరించి వుండి సేవ చేయుటకు నిశ్చయించుకున్నానని చెప్పింది. అయితే రెండు వారాల తరువాత మరలా ఆలోచించుకొని రమ్మని సుభాషిణిని పంపించింది మదర్ తెరీసా. మదర్ చెప్పిన రోజుకి సుభాషిణి వచ్చింది. ఆమె మొట్టమొదటిగా మదర్ తెరీసాతో పేదవారి సేవలో కొనసాగింది. సుభాషిణిలో మరో విశేషమేమంటే ఆమె నన్‌గా ప్రమాణము చేసేటప్పుడు మదర్ తెరీసా యొక్క మొట్టమొదటి పేరైన ఆగ్నెస్‌ను తనకు ఇష్టమైన పేరుగా స్వీకరించి సిస్టర్ ఆగ్నెస్ అయింది. ఈమె 9 ఏప్రిల్, 1997న చనిపోయారు మదర్ తెరీసా అదే సంవత్సరము సెప్టెంబరు 5వ తేదీన మరణించారు. సుభాషిణి క్రీక్‌లేన్ ఇంటికి రావడము మదర్ తెరీసాకు ఎంతో ప్రాముఖ్యమైనది. ఆమె రాక దేవుని ఆశీర్వాదముగా భావించి తను సరైన మార్గములోనే వెళ్తున్నట్లుగా మదర్ తెరీసా ధృవీకరించుకున్నారు. కొన్ని వారాల తర్వాత మరొక పూర్వ విద్యార్థిని మగ్దలేనా గోమ్స్ వచ్చి చేరింది. ఆమె సిస్టర్ గెట్రూడ్ అనే పేరు పెట్టుకుంది. సిస్టర్ ఆగ్నెస్ టీచర్ ట్రైనింగ్ కోర్సు మధ్యలో వదలి వచ్చినందున, ఆ కోర్సును పూర్తి చేయవలసిందిగా మదర్ తెరీసా కోరింది. మదర్ తెరీసా పాట్నాలో మెడికల్ ట్రైనింగ్ అయినపుడు ఒక డాక్టరు యొక్క ప్రాధాన్యం సేవలో ఎంతో వుంటుందని గ్రహించి సిస్టర్ గెర్ట్రూడ్‌ను ఎం.బి.బి.యస్. చేయడానికి ప్రోత్సహిం

చి చివరకు ఆమెను డాక్టరుగా వెస్ట్‌బెంగాల్ ఎం.బి.బి.యస్. ఫైనల్ ఇయర్ పరీక్షల్లో మూడవ స్థానంలో వచ్చేట్లు ప్రోత్సహించింది. ఈ ముగ్గురు సిస్టర్స్ మురికి వాడల్లో సేవసాగిస్తున్నారు. కొన్ని సమయాల్లో డబ్బు వుండేది కాదు. భోజనానికి కూడ లేక పస్తులుండేవారు. మదర్ తెరీసా సంస్థలో చేరేవారు చేయవలసిన వాగ్దానమేమంటే నిరుపేద ప్రజలకు మన స్ఫూర్తిగా ఉచిత సేవ చేస్తామని ప్రమాణం చేయడమే. ఇది ప్రధానమైన వాగ్దానము. ధైర్యంగా నవ్వుతూ సేవ చేయాలి. ఎందుకంటే వాళ్ళు నిర్భాగ్యులైన పేదవారు. వారి ముఖాలలో ఏ మాత్రం కాంతి వుండదు. కళ్ళవెంట నీరు కారుతూ వుంటుంది. మీరు నవ్వుతూ సేవ చేయడం వలన ప్రభువు యొక్క ప్రేమ వారి మధ్యకు వచ్చి వెలుగులా వారియందు ప్రవేశిస్తుంది. ఏ పేదవారి దగ్గర డబ్బు తీసుకోరాదు. ఇవి ఖచ్చితంగా పాటించాల్సిన నియమాలు.

ప్రభువా ఇద్దరు సిస్టర్స్‌ను ఏర్పరచినందుకు వందనాలు. ఇంకా ఎనిమిది మంది కొరకు ప్రార్థన చేస్తున్నాను. ఆలకించి దయచేస్తే నీ పని ముందుకు తీసుకెళతాను. మూడో అమ్మాయి చేరింది. నాల్గవ అమ్మాయి చేరింది. మదర్ తెరీసా కడు పేదలైన వారు చేయి చాచి అడిగితే ఏనాడూ కాదనలేదు. ఆమె వద్ద ఉన్న ఆఖరు రూపాయి ఇచ్చి వేసేవారు. కొన్ని సమయాల్లో ప్రయాణానికి వున్న డబ్బు ఇచ్చి ఎంతో దూరం కష్టపడి నడిచేవారు. మోజిల్, తిల్‌జాలలో వున్న రోగుల్ని మరువ కుండా చూస్తుండేవారు. ఒకసారి కాలవలసిన మందులు లిస్టు పట్టుకొని మైఖేల్ గోమ్స్‌తో కలసి ఒక పెద్ద మందుల కంపెనీకి వెళ్ళి మందులు దానం చేయవలసినదిగా అర్థిం చింది. ఆ షాపులోని వారు తెలియక తప్పుగా ఇక్కడి వచ్చారండి మరొక చోటు చూసుకోండి అన్నప్పుడు మదర్ తెరీసా ప్రక్కనే మోకరించి ప్రభువుకు ప్రార్థన చేసింది. ఆ షాపువారు ఒక సంచీ నిండా మందులు ఇచ్చి ఇక వెళ్ళి రామ్మా అన్నప్పుడు దేవుడు మిమ్మల్ని దీవించుగాక అని వారిని ఆశీర్వదించింది. ఈ మందులు మా కంపెనీ కానుకగా భావించమని కోరారు. ఎంత చక్కని ప్రభువు తోడ్పాటు. హృదయాలు మార్చే దేవుడు, తలంపులను కలిగించే దేవుడు. ఆయన చెంత వుంటే చాలు. మనతో ఆయన పని చేయించుకునే దేవుడు అని మదర్ తెరీసా అనుకున్నారు. కొందరు రోగులు స్పర్శ లేకుండా పడి వుండిన వాళ్ళున్నారు. ఒక మనిషి బాగా బలహీనపడి వున్నాడంటే తనను వారు కాపాడుకోలేని స్థితిలో ఉన్నాడు. ఈగలు, దోమలు, క్రిమి కీటకాలు ఆయన గాయాలపై గ్రుడ్లు పెట్టాయి. ఒక కాలు ఈ లార్వాలతో తిని వేయ బడింది. కనీసం చూడటానికి కూడా మనసు పుట్టని స్థితిలో పడియున్నాడు. అతని వద్ద వాసనకు వాంతి అయ్యే పరిస్థితి. మదర్ తెరీసా ఆ మనిషిని శుభ్రం చేసి, ఆ లార్వాలనన్నీ పెరికివేసి, ఆ గాయాల్ని శుభ్రపరచి కట్టుకట్టింది. ఆ మనిషి కి చేసిన ఆ సేవ యేసయ్యకే చేశాను గదా అనుకుంది. ఆ మనిషిని శుభ్రపరచి, కట్లు కట్టేటపుడు తన వద్ద వున్న సిస్టర్లతో ఇలా చెప్పింది. ఈ మనిషి యొక్క శరీరము ప్రభువైన యేసయ్యదేనని నా పూర్ణ హృదయంతో, పూర్ణాత్మ తో నమ్ముకుంటే, నేను ఒక్క క్షణం కూడా ఆ సేవ జరిపించ లేని, భరించలేని పరిస్థితి. ఇదంతా ఎందుకు చేస్తున్నానంటే యేసయ్య దాహమును తీర్చడానికి. సిలువపై పలికిన అయిదవ మాట ఆ ప్రభువు అభ్యర్థన ఆయన ప్రేమను మిక్కిలి అల్పులైన వారికి పంచమని 'నేను దప్పిగొంటిని' సిలువపై యేసయ్య పటము క్రిందభాగములో ఈ మాటలు వ్రాసి ఆ పటాన్ని క్రీక్‌లేన్ ఇంట్లో హాలు గోడకు వ్రేలాడ దీయటం వలన చూసినపుడల్లా జ్ఞాపకం చేసుకునేవారు. క్రొత్తగా చేరిన సిస్టరు చేతిని పట్టుకొని తన చేతితో ఒక్కొక్క వ్రేలు ముడుస్తూ 'నీవు ఇది అంతా నాకు చేశావు' అన్న అయిదు మాటలు చెప్పేవారు. కొన్ని వారాల్లోనే ఇంకొందరు అమ్మాయిలు చేరారు. దేవుడు మదర్ తెరీసాను ఆమెకు దయచేస్తున్న విధానము ఆమెనే అబ్బుర పరస్తుండేది. కొందరైతే నమ్మశక్యంకాకుండా వుండే మదర్ తెరీసా ఆకర్షణ శక్తి అనుకున్నారు. కాని ఆమె ఎప్పుడూ దాని గురించి ఆలోచించేది కాదు. ఎందుకంటే అది ఆమె శక్తి కాదు. అది క్రీస్తు ప్రభువు వారి శక్తి వలన ఆ బిడ్డలు రాబట్ట బడుచున్నారు. యేసయ్యే ఆమె శక్తి, బలము. ఆమె ఒక సంఘ సేవకురాలు కాదు. ఆమె సాయం చేసిన ప్రతి పేదవాడు యేసయ్యకు సహాయం చేసినట్లు అనుకునేది. ప్రభువు మత్తయి 25:34-40 వరకు ఆయన మాటల్లో ఎవరూ చెప్పలేరన్నంత గొప్పగా చెప్పారు. **(సశేషం)**

సాక్ష్యము

# అపజయ మెరుగని క్రీస్తు నా రక్షకుడు

నా జీవిత సాక్ష్యాన్ని మీతో పంచుకోవాలని నా అభిలాష. ప్రార్థన గురించిన కొద్ది భావాలు సర్వశక్తిమంతుడైన, అద్భుతదేవునితో నా జీవిత గమనం గూర్చి నా అనుభవాల్ని తెల్పుతూ సర్వసృష్టికర్తను స్తుతించి కీర్తిస్తున్నాను. హిందూ ఆచారాల్లో ఉన్న కుటుంబములో పెరిగినప్పటికీ నా బాల్యంలో నా సృష్టికర్తను స్మరణకు తెచ్చుకోగల్గాను. అప్పటికి నా వయస్సు 11 సంవత్సరాలు. క్రీస్తును నా స్వీయరక్షకునిగా, ప్రభువుగా స్వీకరించినది నా పాఠశాలలోనే. బాల్యం నుండి నాలో ఎన్నో ప్రశ్నలు రేగేవి. దేవుడున్నాడా? ఉంటే నిజ దేవుడెవరు? ఆ దేవునితో సత్సంబంధాలనెలా నెలకొల్పాలి? ఏ రూపంలో ఉంటారు? మన పట్ల శ్రద్ధ కల్గి ఉంటారా? అన్నీ మతాలు ఒక్కటే అన్న మాట సత్యమేనా? దివంగతులైన నా ప్రియమైన నాన్నగారి నుండి నా ఈ ప్రశ్నలకు జవాబులు ఆశించేదాన్ని. మా నాన్నగారు గొప్ప కమ్యూనిస్ట్ అయితే నాస్తికుడు కాదు, భక్తిగలవారు కాదు. అందువలన "అమ్మా రాధికా, నీవు చాలా చిన్నపిల్లవు నీకీ ఈ ప్రశ్నలెందుకు? సర్వ ప్రపంచాన్ని శాసించి పరిపాలించే సంరక్షించి అదు పాజ్ఞాలలో ఉంచగల గొప్ప అసాధారణ శక్తిమంతుడు. అతనే దేవుడు!! అని అనేవారు. మా నాన్నగారి జవాబు నాకు సంతృప్తినివ్వలేదు. ఆ పిదప నేను క్రైస్తవ సంస్థలో విద్యాభ్యాసం చేసే రోజుల్లో అప్పుడప్పుడు ఆరాధనకు వెళ్తున్నప్పుడు క్రీస్తు సిలువలో వ్రేలాడు దృశ్యం నాకు వింతగా, అపురూపంగా ఉండేది. ఒకరోజు రోడ్డు మీద నడుస్తూ ఉండగా క్రొత్త నిబంధనలో తప్పిపోయిన కుమారుని కథ వివరణగల కరపత్రాన్ని చూశాను. ఆ వివరాలన్నీ చదువగా దేవుడంటే కృపగలవాడు, దయగలవాడు, క్షమించేవాడు అని కొంత అవగాహన మైంది.

దేవుని గూర్చి ఆలోచించసాగాను. ఈ లక్షణాలున్న వాడు దేవుడని ఎంచానుగాని ఈ దేవుడు ఒక్కడే సజీవుడైన ప్రేమా స్వరూపి అని గ్రహించలేదు. నాకు అతి సన్నిహితంగా మెలిగే ఒక స్నేహితురాలు దాచుకున్న డబ్బు పోగొట్టుకుంది. అన్నీ హిందూ దేవుళ్ళకు ప్రార్థన చేశాము, చాలా వెతికాము. ఒక గంట ప్రార్థించాము. అది మాకు దొరకలేదు. అంతలో ఒక క్రైస్తవ విశ్వాసముగల స్నేహితురాలు మా సమస్యకై ప్రార్థించింది. "దేవుడు సహాయకుడని, పసిబిడ్డలవంటి దృఢ విశ్వాసం కావాలి" అని అన్నది. మేమంతా ఆమెతో కలిసి ప్రార్థించాము. పరమాద్భుతం, ఆ డబ్బు సంచి దారిలోనే దొరికింది. ఈ స్వల్ప సంఘటన నా జీవితాన్ని తారుమారు చేసింది. యేసును గూర్చి చాలా తెలుసుకోవాలని కోరుకున్నాను. కాని మా తల్లిదండ్రులకు భయపడ్డాను. ఎందుకంటే గతంలో క్రీస్తుని గురించి బంధువులకు తెలియని సమాజము నాది. మూడు సుదీర్ఘ సంవత్సరాలు ఆరాధన జరిగే ఆలయమునకు వెళ్ళలేక పోయినప్పటికి నా విశ్వాసం చాలా దృఢంగా నిలిచింది. స్కూల్లో చదువుకునే రోజుల్లో నా స్నేహితులు పాత నిబంధనలోని గాథలన్నీ వివరంగా చెప్పేవారు. నాకున్న కొద్ది విరామకాలములోనే వినేదాన్ని. పదవతరగతిలో మొట్ట మొదటిగా బైబిల్ గ్రంథాన్ని పొందాను. దానిని చాలా రహస్యంగా చదువుకోవాలని నిర్ణయించుకున్నాను. గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు క్షుణ్ణంగా చదివేదాన్ని. మార్టిన్ లూథర్, సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్, జాన్ పేటన్ (నరమాంస భక్షకులైన ఆఫ్రికా అడవుల మధ్య సేవ) బిల్లీగ్రహం, మథర్ థెరిస్సా యింకా మరెందరో మహానుభావులు, నాయకుల జీవితాలు ప్రోత్సాహానిచ్చేవి. మార్టిన్ లూథర్‌గారి జీవిత చరిత్రలో ఒక పేరాగ్రాఫ్ నన్ను బలంగా ఆకట్టుకుంది. "నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును" ఇలా ప్రత్యేకమైన మాట ఆధారంగా రిఫర్మెషన్ (మతోద్ధారణ) జరిగింది. కేవలము ఒక్క వాక్యాధారంగా మతోద్ధారణ ఉద్యమము ఉనికి నా దృష్టిలో చాలా ప్రత్యేకత సంతరించు కుంది. నా విశ్వాసం మరొక పై మెట్టుకు చేరి బలపడింది. నా భావాలు అర్థం చేసుకున్నట్లు నా తల్లిదండ్రులు అనిపించే వారు గాని, గుడికి ఆరాధనకు వెళ్ళడం చూసి వింతగా పెద్దముఖం చేసికొనేవారు. డిగ్రీ చదివే కాలంలో ఒంటరిగా

ఉండటం వలన అవకాశం ఉంది గనుక క్రమంగా ఆలయానికి వెళ్ళడం వల్ల అక్కడ సహవాసంలో ఆత్మీయంగా స్థిరపడ్డాను. అమెరికాలో అడుగుపెట్టగలనని ఎన్నడూ తలంచలేదు. ఎన్నో దర్శనాల ఫలితంగా స్పష్టమైన నడిపింపుతో దేవుడు అమెరికాలో ప్రవేశించే అవకాశమిచ్చారు. అమెరికా వచ్చాక దేవునితో నా గమనం, పయనం చాలా అమోఘమైనది. నాకున్న సమర్థతలో ఎక్కడున్నా సరే, దేవునికి ప్రత్యేక ఉద్దేశం నా పట్ల ఉందని నాకు చాలా స్పష్టంగా తెలుసు. అందుకు నేను యేసును వెంబడించి నా జీవితకాలమంతా సేవిస్తాను.

దైవ భక్తిగల సహవాసులతో జీవితం ఎంతో ఆనందంగా సాగిస్తూ, పుస్తకాల్లో చదివిన భక్తుల ప్రబోధాలలో ప్రాముఖ్య మైన అంశాలన్నీ నా స్వీయడైరీ లో భద్రపర్చుకుంటాను. నాకిష్టమైన అంశం ప్రార్థన. మత్తయి 6:5-18 ప్రార్థన గూర్చిన వివరణ ఉంది. ప్రసంగించుట చాలా తేలికే గాని ప్రార్థించుట చాలా కష్టము. ప్రార్థించాలి అని అనిపించదు. కొద్ది సమయమైనా ప్రార్థించాలి. ఒక విలేఖరి బిల్లీగ్రహం గారిని ఒక ప్రశ్న అడిగారు "మీకు ఫలితాలనిచ్చే దైవసేవ యొక్క రహస్యమేమి? అని. "మూడు విషయాలున్నాయి" అని జవాబిచ్చారు. ముఖ్యాంశాలలో ఒకటి ప్రార్థన, రెండవది ప్రార్థన, మూడవ అంశం ప్రార్థన. మరొక విలేఖరి మదర్ థెరిస్సాను ప్రశ్నించారు "అమ్మా మీరు మిలియన్ల కొద్ది అసహాయులకు సహాయపడి ఘనవిజయాన్ని సాధించారు. మీ జీవిత రహస్యమేమి? " ఆమె జవాబు "ప్రార్థనయే" . బిల్లీగ్రహం గారి సతీమణి అన్నారు "అన్ని పరిచర్యలలో గొప్ప పరిచర్య ప్రార్థనయే".

ఈ భావాలన్నీ నాలో గొప్ప ప్రాముఖ్యత సంతరించు కున్నాయి. ప్రార్థన ప్రాముఖ్యతను గూర్చి తీవ్రంగా ఆలోచింప జేసాయి. ప్రార్థన దేవుని మనస్సు, చిత్తాన్ని మార్చ లేదు గాని పరిస్థితులను మార్చగలదు. ప్రార్థనలో గొప్ప శక్తి ఉంది. ఏ పరిస్థితికైనా, ఎంత జఠిలమైన సమస్యలు తలెత్తినా, వినయంతో మోకరించి ప్రార్థిస్తే పరిష్కారము ఉంటుంది. ఎడతెగక ప్రార్థించుము అని బైబిలు ప్రభోదిస్తుంది. యేసు క్రమమైన ప్రార్థన జీవితాన్ని కల్గియున్నారు. ఎలా ప్రార్థించాలో తెల్పారు. భూలోకములో సంచరించిన కాలములో ప్రార్థన ప్రాముఖ్యత వివరించారు. సర్వాంతర్యామియైన దేవునితో సత్సంబంధాన్ని ఏర్పరచేది ప్రార్థనయే. ప్రార్థన ద్వారా దేవునితో ముఖాముఖిగా మాట్లాడగలము. దేవునికి మనకు పరస్పర సంబంధాన్ని అనుబంధాన్ని ఏర్పరచేది ప్రార్థనయే. విశ్వాస ప్రధాత అల్పులమైన మన ప్రార్థనను అంగీకరించి ఆలకించుట ఎంతటి మహా భాగ్యము! ఎంత ఎక్కువగా ప్రార్థించగల్గితే అంతగా దేవుని హృదయాన్ని దోచుకోగలము. అధిక ప్రార్థన, అధిక శక్తి. స్వల్ప ప్రార్థన స్వల్ప శక్తి. ప్రార్థనలేమి శక్తి హీనుణ్ణి చేస్తుంది. ప్రతిరోజు ప్రార్థనతో దినాన్ని ఆరంభించాలి, ప్రార్థనతోనే ఆ రోజు ముగించాలి. అప్పుడే యేసు ఎంతటి సంతోషాన్ని ఆనందాన్ని ఇవ్వగలరో రుచిచూచి ఎరిగితిని అని చెప్పగలము. ప్రతిక్షణం ఆ దేవుని ఉనికిని అనుభవించ గలను. నా జీవితం ప్రభునికే స్వంతం. ప్రార్థన గూర్చి శ్రీటి.డి. ప్రసన్న కుమార్‌గారి భావాలు నాకు నచ్చినవి మీతో పంచు కుంటున్నాను. యిర్మీయా 31:9 "వారు నన్ను ప్రార్థించు చుండగా నేను వారిని నడిపించుదును" మన రక్షకుడు అందరినీ ఆదరించి పోషించి, హెచ్చరించి నడిపిస్తారు. అన్ని విషయాల్లో మంచి ఆరంభం ప్రార్థనయే. అపొ.కార్య. 9:11 "ఇదిగో అతడు ప్రార్థనచేయు సౌలును పౌలుగా మార్చిన సందర్భంలో అననీయ గ్రహించుచున్నాడు" పౌలు మహిమ గల పరిచర్య రహస్యం ప్రార్థనయే. బలమైన ప్రార్థన పెనుగులాడే ప్రార్థన ఆత్మీయతలో ముందుకు కొనసాగేలా నడిపిస్తుంది. అపొ.కార్య.12:5 అత్యాసక్తితో చేసే ప్రార్థన ఫలితాలనిస్తుంది. సంఘం ప్రార్థించగా పరము నుండి దూత, విని వచ్చి పేతురును సిద్ధపరచి కావలి వానికి నిద్రమత్తు కల్గించింది. సాధారణ ప్రార్థనకు జవాబు నిదానంగా వచ్చునుగాని అత్యాసక్తిగల ప్రార్థన సింహాసనాన్ని కదిలించి కృప చూపిస్తుంది.

ప్రార్థన అంటే మాటల ప్రవాహాన్ని దేవునికి పంపడం కాదు. అపొస్తలులకార్యము అంతం కాలేదు. 29వ అధ్యాయాను సారముగా జీవించాలి. ప్రతి విశ్వాసి తన సొంత అధ్యాయాన్ని వ్రాస్తూ శతాబ్దముల తరబడి ఉన్న భక్తుల జీవిత చరిత్రలలో తాను ఒక భాగముగా ఉండవలసియున్నది. ఎడతెగక ప్రార్థన, ఏకమనస్సుతో ప్రార్థన, అపజయములేనిది ప్రార్థన. ధైర్య మిచ్చునిది ప్రార్థనయే. ప్రస్తుతము రీసర్చ్ డాక్టరేట్ సంపాదిం చాలని అమెరికాలో ఉంటూ, మూడు సంవత్సరాలుగా నా విశ్వాసాన్ని సాక్ష్యమిస్తున్నాను.

# ఒక్క నిమిషం విలువ

మనం మన దైనందిన జీవితంలో ఒక నిమిషం అనే పదాన్ని చాలాసార్లు విలువ లేనిది అనే అర్థంలో వాడుతుంటాము. 'ఎంతసేపు ఒక్క నిమిషంలో పని అయిపోతుంది' అంటారు అంటే అతి తక్కువ సమయం అని. ఆఫీసుల్లో, బ్యాంక్స్‌లో మనం ఏదైనా సమాచారం అడిగితే వెంటనే 'వన్ మినిట్ సర్' 'ఒక్క నిమిషం సర్' అంటారు. అంటే అతి తక్కువ సమయం అని లేదా ఎన్నతగని సమయం అని చెప్పే క్రమంలో ఈ ఒక్క నిమిషం అనే పదాన్ని వాడతాం. అయితే ఈ ఒక్క నిమిషం విలువ ఎంతో, దానికి దేవుడిచ్చిన ప్రాధాన్యత ఏంటో ఈ కాలపు విజ్ఞానశాస్త్రం ఏం చెప్తుందో, దాని పరిభాషలోనే తెలుసుకుందాం.

ఈనాటి సైన్స్ ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీలతో చాలా ఆధునికరించబడుతూ ఉంది. దానికి ఉదాహరణే మనం రోజు వాడే సెల్‌ఫోన్లు, కంప్యూటర్స్. ఇలాంటి కాలంలో ఒక నిమిషానికి మన శరీరంలో ఏమి జరుగుతుందో తెలుసుకుందాం!

ఒక నిమిషానికి...

(1)మనం సుమారు 16 సార్లు ఊపిరి తీసుకుంటాం (2) గుండె 69 సార్లు రక్తాన్ని ప్రసరింపచేస్తుంది. (3) గుండె కణాల కదలిక వలన 1.33 వాట్స్ శక్తి పుడుతుంది. (4) శరీరం మొత్తంలో 100 వాట్ల శక్తి తయారవుతుంది. (5) మెదడులో 50 ఆలోచనలు పుడతాయి (6) మెదడుకు చేరిన ఆలోచనల నుండి 6000 మిలియన్ల సమాచారాన్ని సమీకరిస్తుంది. (7) 86 బిలియన్ల ఎలక్ట్రిక్ సిగ్నల్స్ కంటి నుండి మెదడుకు చేరుతాయి. (8) 30000-50000 చర్మకణాలు విడిపోయి వాటి స్థానంలో క్రొత్త చర్మకణాలు వస్తాయి. (9) మెదడులో 50,00,000 - 60,00,000 రసాయనిక చర్యలు జరుగుతాయి.(10) ఎర్ర రక్తకణాలు మన శరీరం అంతా 4 సార్లు ప్రయాణిస్తాయి.

ఇలా చెప్పుకుంటూపోతే మనం విలువే ఇవ్వని ఒక్క నిమిషంలో మన శరీరంలో చాలా చాలా పనులు వాటంతట అవే జరిగిపోతూ ఉంటాయి. ఎంత ఆశ్చర్యమో కదా! అలాంటి శరీర నిర్మాణానికి కర్త అయిన దేవునిని, ఆయన జ్ఞానాన్ని ఏ విధంగా అంచనా వేయగలం?

***"నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును, ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి. అందునుబట్టి నేను నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీ కార్యములు ఆశ్చర్యకరములు"- కీర్తనలు 139:14.***

నేటి సైన్స్, టెక్నాలజి దేవుని జ్ఞానం ముందు ఏ విధంగాను ఎన్నతగినవి కాదు. మానవుడు విలువకట్టని ఒక్క నిమిషంలో దేవుడు మన శరీరంలోనే ఎన్నో ఆశ్చర్యకరమైన పనులు వాటంతట అవే జరిగిస్తున్నాడు. వాటి గురించి ఆలోచించడం వలన దేవుని శక్తి జ్ఞానములు అవధులు లేనివి అని, అవి మనిషి ఊహకు అందనవి అని అర్థమౌతుంది.

***"బుద్ధి, జ్ఞానములు సర్వసంపదలు ఆయనయందే గుప్తములైయున్నవి" - కొలొస్స. 2:3***

కాబట్టి మనం ఒక్క నిమిషమైన దేవుని గురించి ఆలోచిస్తున్నామా? మన జీవితాల్ని సరిచేసుకోవడానికి, ఈ భూమ్మీద సరియైన జీవితాన్ని గడపడానికి కావలసిన జ్ఞానాన్ని బుద్ధిని ఆయన పాదాల వద్ద సాధ్యమైనంత ఎక్కువ సమయం గడపడం వలన పొందుకుందాం!

**ఇంటర్నెట్‌లో 'పరిశుద్ధత' మాసపత్రిక కొరకు ఈ క్రింది వెబ్‌సైట్ సందర్శించండి**

Read Our Internet Edition @

**www.holinessmagazine.com**

## పాఠకుల పేజీ

'పరిశుద్ధత' పత్రికలో **'పాఠకుల పేజీ'** అనే శీర్షిక ప్రారంభించుచున్నాము. ఈ పేజీ పూర్తిగా పాఠకులకు కేటాయించబడినది. ఈ పేజీలో మీ కుటుంబ సభ్యుల యొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు వేడుకలకు సంబం ధించి వారికి పత్రికా ముఖంగా శుభాకాంక్షలు తెలియ జేయవచ్చును. మీ కుటుంబంలోని యువతీ యువకుల వివాహ సంబంధ సమాచారం అలాగే సువార్త సభల సమాచారం, పదవీ విరమణ సమాచారం, జ్ఞాపకార్థ కూడికల సమాచారం కూడా పంపవచ్చు. పత్రిక గురించి మీరు వ్రాసే ఉత్తరాలు కూడా ఈ శీర్షికలో ప్రచురించబడతాయి. అయితే ఈ అవకాశం ఉపయో గించదలుచుకునే వారు చందాదారులై ఉండాలి. పత్రికకు కట్టిన చందా మొత్తాన్నిబట్టి వారికి స్థలం కేటాయించబడు తుంది. సంవత్సర చందాదారులకి పేజీలో 1/4, రూ. 500 కట్టిన వారికి 1/2 పేజీ, రూ. 1000 కట్టిన వారికి ఫుల్ పేజీ కేటాయించబడును. రూ. 2000 కట్టిన వారికి టైటిల్ (కలర్) లోపలి పేజీలో 1/2 పేజీ. రూ. 5000 కట్టిన వారికి టైటిల్ లోపలి ఫుల్ పేజీ కేటాయించ బడును. ఈ అవకాశం సంవత్సరంలో ఒక్కసారి మాత్రమే ఉచితంగా ఇవ్వబడు తుంది. ప్రతినెలా 5వ తేదీ తర్వాత తేదీలలోని సంధర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే మీ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి.

## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, తెలుగు క్రైస్తవ సినిమాలు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు, క్రైస్తవ వివాహ వేదిక, మీ ప్రార్థన అవసరతల కొరకు ప్రార్థనా గది... ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి... www.onlinetelugubible.net**

**www.onlinetelugubible.net**

## -: పాఠకులకు గమనిక :-

**ఫేస్‌బుక్, ఆన్‌లైన్ తెలుగుబైబిల్ వెబ్‌సైట్, బైబిల్ క్విజ్ ద్వారా ఒక సంవత్సరం పాటు ఉచితంగా పత్రిక పొందుతున్న పాఠకులకు సంవత్సరం ముగిసిన వెంటనే వారికి పత్రిక నిలిపివేయడం జరుగుతుంది. కాబట్టి ముందు గానే సంవత్సర చందా రూ.200/- కట్టి రెన్యువల్ చేసుకోవడం ద్వారా 2 సంవత్సరాలు పత్రిక పంపబడుతుంది. పాఠకులు సహృ దయంతో అర్థం చేసుకొని వెంటనే సంవత్సర చందా పంప గలరు.**

**-ఎడిటర్**

# దేవుడు - సిరి

ఈ లోకంలో మనం బ్రతుకుతున్నాము. ఇప్పుడు బ్రతికి ఉన్న వాళ్ళందరు చనిపోయేటంత వరకు బ్రతకాలి. బ్రతుకుతారు అయితే ఏ ఒక్కరూ ఒకేలా బ్రతకరు. ఏ రకమైనా బ్రతుకు బ్రతుకుతున్నా, అంటే లోకము దృష్టిలో ధనవంతునిగానో, ధనహీనునిగానో, ఆరోగ్యముగానో, అనారోగ్యంగానో, భక్తిపరులుగానో, భక్తిలేనివారిగానో అలా ఎన్నో! అయితే ఒక ప్రశ్న. ఈ బ్రతుకులో సుఖంగా ఉన్నామా? లాజరు ధనవంతుని కథలో ధనవంతుడు బహుగా సుఖపడుచున్నాడు. సుఖంగా ఉండటానికి తన దగ్గర ఉన్న దేనిని ఎవరితో పంచుకోవటంలేదు. అతను ఈ లోకంలో ఏ పాపముచేసి నరకానికి వెళ్ళాడో తెలియ పరచబడలేదు. కాని, అతను ఈ లోకములో జీవించి ఉన్నప్పుడు అతనికిష్టమైన రీతిలో సుఖము అనుభవించాడు అని అబ్రాహాము అంటున్నాడు.

ఇప్పుడు మనమున్న స్థితిలోనే దేవుడు మనకు ఏర్పాటు చేసిన బ్రతుకులో సుఖముంది. ఈ లోకంలో ధనవంతులైన వారివలె వారికిష్టమైన రీతిలో సుఖము అనుభవించాలని కోరుకునేవారు దేవుడు మనకు ఏర్పాటు చేసిన సుఖమును గ్రహించలేరు. అంతే కాదు "ఈ లోకంలో ఏ ధనవంతుడైనా సుఖించుట కొరకు తను చేసుకొనిన ఏర్పాట్లు కొంత కాలానికి సుఖంగా కనబడనందు వలన తన కంటే ధనవంతులైన వారు జీవిస్తున్న సుఖమైన జీవితం తనకు కావాలని కోరుకొని, అతని దగ్గర అంత ధనము లేక ఏమీ లేని బీదవానికన్నా హీనుడై పోతున్నాడు.

బైబిలు అబద్ధం ఆడదు, మోసం చెయ్యదు. తిమోతికి వ్రాసిన ఉత్తరంలో పౌలు దేవుని బిడ్డలు ఈ లోకములో సుఖముగా జీవిస్తారు, అది డబ్బుతో వచ్చేది కాదు. ఒకవేళ "నా నిమిత్తము, సువార్త నిమిత్తము ఎవరు ఏమి పోగొట్టు కొనినను ఈ లోకములోనే ఒకటికి వందరెట్లు తిరిగి ఇవ్వబడుతుంది" అని యేసుప్రభువు చెప్పారు.

ధనము ఎందుకు కావాలి? సుఖంగా బ్రతకటానికి. ఒకవేళ కష్టాలువస్తే దాచిన డబ్బును ఉపయోగించి గట్టెక్కటానికి. బ్యాంకులో ఉంటే నమ్మకం. ఏ క్షణంలో అయినా, ఏటువంటి పరిస్థితులలో అయినా, అర్ధరాత్రి అయినా, వేరే ఊరిలో ఉన్నా ఎ.టి.యమ్. ఆదుకొనగలదు. అంతకంటే నమ్మదగిన యేసుప్రభువును మనం ఎందుకు నమ్ముకోలేము?

ఈ లోకంలో మనలను సుఖంగా జీవింపజేసే యేసయ్య మీదనే మన విశ్వాసముంచితే ఈ లోకంలో మనం దేనిని ఎక్కువగా ప్రేమిస్తామో, దేనిని ఎక్కువగా ధ్యానిస్తామో, దాని మీద మనకు విశ్వాసం పెరుగుతుంది. మనుష్యులు వారికి తెలియకుండానే డబ్బు అనే విగ్రహాన్ని ప్రతిష్టించుకొని పిసనారి అవుతుంటారు. అందుకనే ప్రభువు నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయ ముండును అన్నాడు. మళ్ళీ కొలస్సి 3:5లో విగ్రహారాధనయైన అంటే ధనాపేక్ష ఒక విగ్రహారాధన. దానిని తీసివెయ్యమనలేదు కాని చంపివేయుడి – అంటే మళ్ళీ నీ దగ్గరకు ఎప్పుడు రాకుండా అని అర్థము. ఈ లోకములో ఉద్యోగికైనా, వ్యాపారికైనా సువార్తికునికైనా బ్రతకడానికి డబ్బు అవసరం. ఎవరు డబ్బు విషయం ఆలోచించకపోయినా ప్రభువు ఇస్తాడు అని నమ్మి ఆయన చెప్పిన విధముగా చేతిలో మనకియ్యబడిన డబ్బును ఆయన చేతిలో పెడితే అయిదు రొట్టెలు రెండు చేపల వలె ఆశీర్వదించబడతాము.

సుఖముగా జీవిస్తున్నమా? ఎవరికి వారు ఈ రోజంతా సుఖంగా జీవించామా? యేసుతో జీవించామా? అని ఆలోచించుకోవాలి. సుఖముగా జీవించటం కంటే యేసు ఇచ్చే నిజమైన సంతోషంతో జీవించడం చాలా అవసరం. ఈ లోకంలో ఏరోజుకారోజు యేసుతో జీవిస్తే, మరణం కూడా సుఖంగా ఉంటుంది.

చిన్నపిల్లల పేజి

# బైబిలు కథలు - మోషే

గత నెల సంచికలో దేవుడు ఇశ్రాయేలు ప్రజలను ఫరో సైన్యం నుండి కాపాడాడని, వారి కోసం ఎర్ర సముద్రాన్ని పాయలుగా చీల్చాడాని తెలుసుకున్నాం కదా! ఎర్ర సముద్రం దాటిన ఇశ్రాయేలీయులు దేవుడు వాగ్దానం చేసి ఇస్తానన్న పాలు తేనేలు ప్రవహించు దేశమైన కనానులోకి ప్రవేశించారో లేదో తెలుసుకుందాం.

ఇశ్రాయేలీయులు ఎర్ర సముద్రం దాటి షూరు అరణ్యం లో మూడు రోజులు నడిచాక వాళ్ళకి త్రాగడానికి నీళ్ళు దొరకలేదు. అరణ్యంలో నీళ్ళు ఉన్నా అవి చేదుగా ఉండడంతో ఆ నీరు త్రాగలేక మోషేతో చెప్పినపుడు మోషే దేవుడు చూపించిన ఒక మొక్కను ఆ నీటిలో వేసి ఆ నీటిని మధురంగా మార్చి నీటి కొరత తీర్చాడు. తరువాత వాళ్ళు అక్కడ నుండి 12 నీటి బుగ్గలు. 70 ఈత చెట్లు ఉన్న ఎలీము అనే ప్రదేశానికి వచ్చారు. అక్కడ నుండి దేవుడు మోషేతో మాట్లాడిన సీనాయి కొండవైపుగా బయలుదేరి సీను అరణ్యంలోకి వచ్చారు. అక్కడ వారు దేవుడ్ని దేవుడు తమ కొరకు చేసిన అద్భుతాలను మర్చిపోయి, ఇక్కడ కంటే ఐగుప్తులోనే బాగుంది, అక్కడ మాంసం తృప్తిగా తినే వాళ్ళం అని సణుగుకొనగా దేవుడు వారి సణుగులు విని ఆకాశము నుండి మన్నాను కురిపించాడు. ఇశ్రాయేలీయులకు ఏ రోజుకు ఆ రోజు మన్నాని దేవుడు కురిపించాడు. అలా దేవుడు ప్రతీసారీ ఇశ్రాయేలీయులకు తనను తాను తెలియపరుచుకుంటూ వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా నడిపించాడు. తరువాత ఇశ్రాయేలీయులు సీను అరణ్యము నుండి బయల్దేరి రెఫీదీము అనే ప్రదేశానికి వచ్చినపుడు నీళ్ళు లేక ఇబ్బంది పడి మరోమారు దేవుని శక్తిని నమ్మక మోషేతో గొడవపడగా దేవుడు హోరేబులో నేను చూపిన బండను కఱ్ఱతో కొట్టమనగా మోషే ఆ ప్రకారమే చేయగా బండ నుండి ఇశ్రాయేలీయుల కొరకు నీరు వచ్చెను. దేవుడు ఇలాంటి ఎన్నో అద్భుతాలు వారి మధ్యన చేశాడు కానీ వారు దేవున్ని సరిగా తెలుసుకోలేదు.




ఇశ్రాయేలీయులు సీనాయి కొండకి చేరాక దేవుడు మోషేతో ఇశ్రాయేలీయులందరు పరిశుద్ధంగా వుండమని చెప్పి మోషేని కొండ ఎక్కి రమ్మని చెప్తాడు. మోషే కొండ ఎక్కగా దేవుడు అగ్నితో ఆ కొండ మీదకు దిగి రాగా ఆ కొండంతా పొగ కమ్మింది. అంతేకాక దేవుని ప్రభావానికి కొండ కదిలి పోయింది. అటువంటి దేవుడు మోషేతో ఆ కొండ పైన మాట్లాడి ఇశ్రాయేలీయుల జనాంగం ఎలా వుండాలి, ఏమేమి చేయాలి ఏమి చేయకూడదు అనే వాటి గురించిన అన్ని విషయాలు చెప్తాడు. వాటిలో అతి ముఖ్యమైన పది ఆజ్ఞలను దేవుడు తన చేతితో రాతి పలకల మీద రాసి మోషేకి ఇచ్చాడు. ఆ పది ఆజ్ఞలు ఏమిటంటే **(1) నేను తప్ప వేరొక దేవుడు నీకుండకూడదు (2) విగ్రహారాధన చేయకూడదు (3) నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా ఉచ్చరింపకూడదు (4) విశ్రాంతి దినమును తప్పక ఆచరించవలెను (5) నీ తల్లిని తండ్రిని సన్మానింపవలెను (6) నరహత్య చేయకూడదు (7) వ్యభిచరించకూడదు (8) దొంగిలకూడదు (9) నీ పొరుగువాని మీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు (10) నీ పొరుగువానిదగు దేనినైనను ఆశింపకూడదు.**

మోషే దేవుడిచ్చిన రాతి పలకలను తీసుకొని కొండ

దిగే సమయానికి కొండ దిగువున ఉన్న ఇశ్రాయేలు ప్రజలు దేవునితో మాట్లాడటానికి వెళ్ళిన మోషే తిరిగి వస్తాడో లేదో కాబట్టి ఒక విగ్రహాన్ని చేసుకొని దాన్నే దేవునిగా ఆరాధించడం మొదలుపెట్టారు. దాంతో మోషేకు కోపం వచ్చి దేవుడు చేవ్రాత ఉన్న రాతి పలకలను పడవేసాడు. అంతేకాక వాళ్ళు తయారుచేసుకున్న విగ్రహాన్ని కాల్చి ఆ బూడిదను వాళ్ళచేత తాగించాడు. అంతేకాక దేవుని వైపు ఉన్న వారిని లేని వారిని వేరు చేయగా, దేవుని ఉగ్రత వలన దాదాపుగా 3,000 మంది చనిపోయారు. తరువాత మరల మోషే దేవునికి ప్రార్థించగా దేవుడు పది ఆజ్ఞలు కలిగిన మరొక రెండు రాతి పలకలను ఇచ్చాడు. అంతేకాక దేవుడు మోషేతో చెప్పిన ప్రకారము మోషే దేవుని మందసాన్ని, ప్రత్యక్ష్యపు గుడారమును చేయించాడు. అంతేకాక దేవుడిచ్చిన జ్ఞానముతో ధర్మశాస్త్రమును రాశాడు.

మోషే దేవుని ప్రజలకు అనేక సంవత్సరములు నాయకత్వం వహించి వారిని దేవుడు వాగ్దానం చేసిన కనాను దేశం వైపుగా నడిపించాడు. అయితే దేవుడైన యెహోవా మోషేకు కనాను దేశమును దూరము నుండి చూపించాడు తప్ప దానిలోనికి వెళ్ళడానికి అనుమతిం చలేదు. మోషే 120సం॥ల వయస్సులో మోయాబు దేశములో మరణించాడు. అతని కొరకు ఇశ్రాయేలీయులు ముప్పై రోజులు దుఃఖదినములు జరిపారు. మోషే 40సం॥లు ఐగుప్తు రాజకుమారునిగా బ్రతికాడు. తరువాత 40సం॥లు మిద్యాను దేశంలో గొర్రెలు కాపరిగా ఉన్నాడు. ఆ తరువాత 40సం॥లు ఇశ్రాయేలీయులకు నాయకత్వం వహించాడు. ఈ భూమ్మీద ఉన్న వారిలో మిక్కిలి సాత్వికుడు అని దేవుని చేత మంచి సాక్ష్యము పొందాడు. మరి దేవుని బిడ్డలమైన మనం కూడ మోషే వలె సాత్వికులుగా ఉండాలి. అంటే ప్రతి చిన్న విషయానికి అలగటం, కోపగించు కోవడం, మానేసి పెద్దలు చెప్పిన విషయాల్ని జాగ్రత్తగా విని పాటించడం, మనకు నచ్చకపోయినా పెద్దలు మన మంచికే చెబుతారు అని గ్రహించి వారు చెప్పిన మాట విని దేవుని దగ్గర మంచి సాక్ష్యాన్ని పొందుకుందాం.

**10వ పేజీ తరువాయి....**

నడిపించాడు. యెహోవా ఇల్లంతటిలో నమ్మకమైన వాడని (సంఖ్యా 2:7) యెహోవాయే సెలవి చ్చెను. యెహోవా అతనితో ముఖాముఖిగా మాట్లాడి దేవుని మహిమను చూచినవాడు. మోషే భూమిమీదనున్న వారంద రిలో సాత్వికుడు యెహోవా ఆయనను గూర్చి సెలవిచ్చాడు. (సంఖ్యా 12:3) ఇతడు మొదటే అన్యాయాన్ని సహించలేని జాలిగుండె గలిగి పొరుగు వారు పోట్లాడుకోవడం చూడలేకపోయాడు. (నిర్గ 2:11) మిద్యాను యాజకుని కుమార్తెలు మందకు నీళ్ళుపెట్టాలని నీళ్ళు చేది తొట్లను నింపుకుంటూ వుంటే మందకాపరులు వచ్చి వారిని తోలి వేశారు. అప్పుడు మోషే లేచి వారికి సహాయము చేశాడు. (నిర్గమ 2:16,17). అతని విశ్వాసమును బట్టి ఐగుప్తు ధనముకంటే క్రీస్తు విషయమైన నింద గొప్ప భాగ్యమని ఎంచుకొని, అల్పకాలము పాపభోగము అనుభవించుట కంటె దేవుని ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించాడు (హెబ్రి 11:24-29). ఎర్ర సముద్రమును పాయలుగాచేసి ఆరిననేలపై ఇశ్రాయేలీయు లను నడిపించాడు. దేవునితో మాట్లాడుతూ ఎన్నో అద్భుతాలను చేయగలిగాడు. బండనుండి నీళ్ళు, ఆకాశమునుండి మన్నాను కురిపించాడు. ఇన్ని అద్భుతాలను చేయగలిగిన భక్తి విశ్వాసాలు మోషేకు తన తల్లినుండి ప్రాప్తించినవే కదా!

ఇలాంటి గొప్ప వనితలను గూర్చి బైబిల్‌లో వ్రాయబడియుండగా మనము వాటిని పఠించి, ధ్యానించి అనుసరించడం ఎంతో ప్రాముఖ్యం. యోకెబెదు బిడ్డలు ముగ్గురూ దేవుని సేవలోనే ఉండగలిగే ఆశ, ఆసక్తికి కారణం తల్లి విశ్వాస ప్రార్ధనా జీవితమే అని మనకు బాగా తెలుస్తూవుంది. యోకెబెదు లాంటి జ్ఞానమూ, చురుకు దనమూ, ధైర్యమూ, విశ్వాసమూ, ప్రార్ధనా జీవితము అను గ్రహించునట్లు పరిశుద్ధాత్మ దేవుడు ప్రతి తల్లికి సహాయము చేయునుగాక!

ఆధునిక దృక్పథం

క్రొత్త కోణాలు

# ౨. మంచి సమరయుని కథ

**యేసు మంచి సమరయుని కథ (ఉపమానం) చెప్పాడు. అదొక సుందర, సుమధుర, సుమనోహర, సౌవార్తిక వర్ణచిత్రం. మత ప్రమేయం లేకుండ ప్రపంచమంతటా అంగీకరింపబడే ధర్మశాస్త్ర స్వప్నం. 'నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమించుము'నే సర్వజన శ్రేయోస్ఫూర్తికి సాక్షీభూత రూపకం. నీకున్న కలిమిని లేమిగల వారితో పంచుకోమనేది దీని తాత్పర్యంగా అందరూ అనుకొనేది.అనేక ప్రపంచ సేవా (Relief & Aid) సంస్థలకు పునాది. ఇందలి క్రొత్తకోణాల్ని పరిశీలిద్దాం.**

మంచిసమరయుని కథ లూకా సువార్తలో మాత్రమే ఉంది (లూకా 10:30-37). అయితే యేసు దాన్ని చెప్పటానికి ప్రేరకం మత్తయి (22:34-40), మార్కు (12:28-34), లూకా (10:25-29)లలో చూడగలం. 'నిత్యజీవమునకు వారసుడ నగుటకు నేనేమి చేయవలెన'నేది ఒక ధర్మశాస్త్రోపదేశకు డడిగినప్రశ్న. ధర్మశాస్త్రాన్ని కాచి, వడపోసి, ఆపోశనం చేసిన పరిసయ్యులకు, అంటే ఆనాటి మత ప్రవిష్ఠులకు, దాని జవాబు తెలియక కాదు. అంతకు ముందే (మత్తయి 22:23-33) సద్దూకయ్యులను పునరుత్థాన విషయంలో ఒక క్రొత్తకోణంలో నోరు మూయించిన యేసు సత్తాను పరీక్షించటానికి అడిగిన ప్రశ్న.

యేసు, బడి పిల్లాడిలా అడిగిన ప్రశ్నకు జవాబియ్యలేదు. ధర్మశాస్త్రంలో ఏముందని నీవు చదివావు? అని రెట్టించాడు. వజ్రాన్ని వజ్రంతోనే ఖండించాలి. అతడు, ధర్మశాస్త్రంలో మోషేకు దేవుడిచ్చిన పది ఆజ్ఞల (నిర్గ. 30:1-17, ద్వితీ. 5:6-21) సంక్షిప్త స్వరూపంగా కేవలం రెండు ఒకదానికి సమానమైదొకటైన రెండు ఆజ్ఞల్లో (ద్వితీ. 6:5,10:12, లేవీ. 19:18) ఉన్నట్లు రెప్ప తటపటాయించకుండా చెప్పాడు. దేవుణ్ణి ప్రేమించాలని, నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమించాలని. ఇంకేం, అలానే చేయి నిత్యజీవం పొందుతావు అన్నాడు. ధర్మశాస్త్రోపదేశకునికి, ఈనాటి మాటల్లో, గాలిపోయింది.

> **క్రీ॥పూ॥ 1500లో మోషే ధర్మశాస్త్రము వెలువడింది. క్రీస్తు అవతరింటకు 1500సం॥లలో అది శాస్త్రులు, పరిసయ్యులు యాజకుల చేతుల్లో వక్రీభవనము చెంది పారంపర్యా చారంగా, వేషధారణగా, యెరూషలేము దేవాలయ కేంద్రితంగా మారిపోయింది. యేసు దీనిని సంస్కరించాడు. ధర్మశాస్త్రాన్ని కొట్టివేయటానికి రాలేదన్నాడు; కాని, ధర్మశాస్త్రములోని ఎన్నో అంశాలకు క్రొత్తకోణాల్లో భాష్యం చెప్పాడు. క్రీస్తు వచ్చికూడా 2000 సం॥లు అవుతుంది. 3వ సహస్రాబ్దిలో అడుగిడబోతున్నాం. క్రీస్తు ఉద్దేశించిన క్రొత్తకోణాల్లో వాక్యాన్ని పరిశీలించడమే ఈ ప్రయత్నం.**

బెట్టు నిలుపుకోటానికి, తానేదో నీతిమంతుడైనట్లు కనబరచుకొనటానికి, తానలా చేస్తున్నాడనిన్నీ, అయితే, తన సంశయమంతా 'నీ పొరుగువాడెవడు?' అనేనని ఒక తెలివైన తెలివితక్కువ ప్రశ్న మరీ వేశాడు! అతనికి తన పొరుగువాడెవడో తన స్వంత నిర్వచనం ప్రకారం తెలుసు: తన స్వజాతీయుడైన యూదుడు తన పొరుగువాడు. ఆ యూదులలో కూడా తనతో పాటు నిష్ఠాగరిష్ఠుడై, దేవాలయానికిపోతూ, దాని కార్యకలాపాల్లో తనవలె పాల్గొనే పరిసయ్యులు తన పొరుగువారు. యూదేతర జాతులు అతని పొరుగువారు కారు. వారిని కుక్కల్లా ద్వేషించటమే అతని ప్రత్యేకత. వృత్తిరీత్యా సుంకరుడైతే చాలు, వారు యూదులైనా పాపులే. వారితో పొత్తు ఉండకూడదు. దురదృష్టవశాత్తు వ్యాధిగ్రస్థులు (కుష్ఠు, రక్తస్రావం, దయ్యం పట్టినవారు) అతని పొరుగువారు కారు. వారు అపరిశుద్ధులు. వారిని తాకనైనా తాకకూడదు. మాలిన్యం అంటుకొంటుంది. వారిని సంఘం నుండి వెలివేసి ఊరికి దూరంగా ఉంచాలి. కుంటి, గ్రుడ్డి, చెవిటి, అవిటి మొదలైనవారు కూడ తన పొరుగువారు కారు. వారంతా తామో, తమ తాతముత్తాతలో పాపం చేయడం వలన అలా అయ్యారు. అది యూదుల కర్మసిద్ధాంతం! పొరుగువాడనే మాటకు తన నిర్వచనమే వేరు. అదే నిర్వచనం యేసు కూడా యిచ్చి ఆ ధర్మశాస్త్రోపదేశకుడు చేసేదాన్ని మెచ్చుకొని ఆతణ్ణి నీతుమంతుడుగా తీరుస్తాడని అనుకొన్నాడు.

యేసు, పొరుగువాడనే దానికొక క్రొత్త నిర్వచనం చెప్పాలనుకొన్నాడు. తరతరాలుగా కళ్ళుండి కూడ చూడలేని పరిసయ్యులకు 'పొరుగు'కు క్రొత్తకోణాల్లో భాష్యం చెప్పాలనుకొన్నాడు. అందుకే మంచి సమరయుని కథ చెప్పాడు. 'మంచి' అనే విశేషణం బైబులులో లేదు. ఆ బిరుదును మనమిస్తున్నాం. ఆయన చెప్పింది దొంగల చేతిలో చిక్కినవాడు, యాజకుడు, లేవీయుడు, సమరయ్యుడు అనే నలుగురి కథని చెప్పాడు. కథకు వద్దాం. కథ, 'ఒక మనుష్యుడు' అని మొదలౌతుంది. అతనికి ఊరులేదు, పేరులేదు, కులంలేదు, జాతిలేదు, స్థితిలేదు, అంతస్థు లేదు, బాష లేదు, రాష్ట్రంలేదు, వర్ణంలేదు, నామంలేదు. అతనొక సగటు మనిషి. నీవు కావచ్చు, నేను కావచ్చు ఎవరైనా కావచ్చు.

అతడు యేరూషలేము నుండి యెరికోకు వెళ్ళుతున్నాడు. 18 మైళ్ళదూరం. కాని, యెరూషలేము మంచి స్థితికి, యెరికో దుస్థితికి సూచకాలు. ఒక దిగజార్పు దిశలో ప్రయాణించే వాడనుకోవచ్చు. అది ఆర్థికంగా కావచ్చు, సాంఘికంగా కావచ్చు. ఆత్మీయంగా కావచ్చు. దేవుని స్వరూపంలో చేయబడిన మానవ దశనుండి అధోగతిదిశలో పయనం మొదలైన వాడై యుండవచ్చు.

ఎలాగైతేనేం - అతడు దొంగల చేతిలో చిక్కాడు. దొంగలు రకరకాలు. కొందరికి దొంగతనం ఒక వత్తి. ఒక జీవనోపాధి. ఇతరులను దోచుకొని తాము జీవిస్తారు. మరోరకం దొంగలున్నారు. వారు ధనవంతులు, కులవంతులు, బాగా ఉన్నవారు. వారు ఇతరుల రక్తాన్ని పిండి, కండరాల్ని కరిగించి

సొమ్ము చేసుకొంటారు. వీరు దోపిడీగాంఁడ్రు (Exploiters). కులంపేరిట, మతంపేరిట, జాతిపేరిట ఇతరుల్ని అణగ ద్రొక్కుతారు. దళితుల్ని సృష్టిస్తారు. ఇతరుల నోరుకొట్టి తమ బొజ్జలు నింపుకొంటారు. మొదలే లేని వారిపైబడి వారి దుస్తులు కూడా దొంగిలిస్తారు, హింసిస్తారు, చావుదెబ్బలు కొడతారు, అణగారుస్తారు, నిస్సహాయుల్ని చేస్తారు. కొనఊపిరితో దిక్కులేక పడిఉండే స్థితిలోనికి ఈడుస్తారు.

మరోరకం దొంగలున్నారు. పరిసయ్యులులాంటి కనికరంలేని మతస్థులు. దేవుని వారమని చెప్పుకొనే సాతాను వారు. యోహాను 10:10లో సాతానును 'దొంగ' అని యేసు ప్రస్తావించాడు. అతని పని దొంగిలించటం (to steal), హత్య చేయటం (to kill), నాశనం చేయటం (to destroy). ఈ దొంగలు 'దుస్తులు' దొంగిలిస్తారు. దుస్తులు దొంగిలిస్తే దిగంబరులౌతారు. దిగంబరమంటే పాపంలోనికి కూరుకుపోయియుండటం (ఆది. 3:10). పైపెచ్చు కొరప్రాణంతో విడిచిపెట్టిపోతారు. అంటే, జీవం (నిత్యజీవం), మరణం (నిత్యనరకం) మధ్య కొట్టుమిట్టాడే స్థితిలో పడవేసిపోతారు.

ఇది ఆ దొంగలచేత చిక్కిన వాని పరిస్థితి. ఈ నిస్సహాయుని ఆదుకొనేదెవరు? ఈ తాడిత, పీడిత, దళిత జనానికి ప్రతిగా పడిన వానినాదుకొవల్సిందెవరు? అది సామాజిక దౌర్భాగ్యం నుండేకాని, ఆత్మీయ అధోగతి నుండైతేనేం?

యేసు, ఈ దశలో ముగ్గురు వ్యక్తుల్ని ప్రవేశపెడుతున్నాడు. పోలీసు (రోమీయ రాణువ) వారినిగాదు, రాజకీయ వాదుల్ని కాదు, ప్రజాపోరాటదారులైన బరబ్బాలాంటి జెలూతీయుల్ని కాదు. ఆ త్రోవన తటస్థించిన వారు ముగ్గురు.

మొదటివాడు యాజకుడు (Priest) – దేవాలయంవద్ద పనిచేసే వాడనే అర్థం వచ్చేమాట హెబ్రీ మూలపదం. సభా ముఖ్యుడు (2 సమూ. 8:15) అనే అర్థం కూడ. వీరికి మూడు బాధ్యతలున్నాయి - దేవుని చిత్తాన్ని తెలుసుకొనటం, దానిని ప్రజలకు తెలుపటం, ఆచారాలను జరపటం (నిర్గమ. 28:14). అసలు యెరికో పట్టణం యాజక పట్టణం. ఆ రోజుల్లో దాదాపు 12,000 మందికన్నా ఎక్కువమంది యాజకులు యెరికోలో ఉండే వారని ప్రతీతి.

రెండవవాడు లేవీయుడు (Levite) – లేవీ వంశస్థుడు. వంశపారంపర్యంగా దేవాలయపు పని చేసేవారు. మొదట దేవాలయ సామాగ్రిని మోసే పనుల నుండి క్రమేపి దేవాలయంలో సంగీత నాయకత్వం నిర్వహించేవారు (1దిన. 15:16,33,34).

మూడవవాడు సమరయుడు (Samaritan) – అష్షూరు చక్రవర్తి షర్గోను (ఇప్పటి సమరయ)కు క్రీ॥పూ॥ 722లో తెచ్చిన అన్యజనుల సంతతి వాడు. వారు ఇశ్రాయేలీయులతో కలిసి పోయిన సంకరిజాతివారు (2రాజులు 17:14-41). సమరయులంటే యూదుల దృష్టిలో తక్కువవారు (లూకా 9:59, యోహాను 4:9). సమరయులు ఆచారహీనులు, మతభ్రష్టులని వారి నిరసనభావం.

ఈ ముగ్గురిలో మొదటి యిద్దరు త్రోవప్రక్కన పడిన నిస్సహాయుని చూచారు. అంతే, ఏమీ పట్టించుకోకుండా ప్రక్కగా వెళ్ళి(దాటి)పోయారు. సమరయుడు వచ్చాడు. ఆతని మీద జాలిపడ్డాడు. గాయాలను కడిగి కట్టుకట్టాడు. తన వాహనం మీద ఎక్కించి ఒక పూటకూళ్ళ యింటికి తీసుకొని పోయాడు. అతనిని అన్ని విధాల పరామర్శించాడు.

ఈ ముగ్గురు విషయం చెప్పటంలో ఆనాటి యాజక వ్యవస్థ యొక్క దౌర్భాగ్యస్థితిని కండ్లకు కట్టేలా యేసు చేశాడు. ఎవరైతే కనికరం చూపాల్సినవారో, ఎవరైతే క్షతగాత్రుల్ని పరామర్శిం చాల్సిన బాధ్యతలు గలిగి ఉండాల్సినవారో, వారే చూచి దాటిపోయారు. వారికి ఆచారాలే ముఖ్యం. ఒక శవాన్ని తాకితే ఎక్కడ అంటుపడిపోతామో, అందువలన దేవాలయ కార్యాలు చేయలేకపోతామేమో అనే బాహ్యాచారమే ప్రధానమయింది కాని, తమ సోదర మానవుని నిస్సహాయ స్థితిలో తమవలె తమ పొరుగు వానిని ప్రేమించాలనే దైవాజ్ఞను, తాము నమ్మే ధర్మశాస్త్రంలో శిలాక్షరాలుగా చెక్కబడిన, నిత్యజీవానికి దారితీసే సూత్రాలను పాటించాలనే జిజ్ఞాస లేకపోయింది.

ఇదే, నేటికీ కొనసాగుతున్న క్రైస్తవ సంఘ సంక్షోభం. ఆనాటి మతవ్యవస్థను అస్తవ్యస్తం చేసిన యాజకుల, లేవీయుల ఆచార ప్రాధాన్యతను ఎత్తి చూపించిన యేసును అనుసరించారు క్రైస్తవులు. ఆది అపోస్తలుల కాలంలో కథోలిక్కుల కౌంటర్ రిఫర్మేషన్‌కాలంలో ఈ మానవ సేవాదృక్పథం ఎంతైనా వికసించింది. అయితే, శతాబ్దాలు గడిచేకొద్దీ క్రైస్తవసంఘం, దానిని నడిపించే యాజకవర్గం మరలా అదే పరిసయ్యుల పొరపాటులలోనికి దిగజారిపోయింది. గుడులకు పోవటం, గురువులకు నమస్కరించడంలోనే నిత్యజీవముందనే మత్తులో పడిపోతున్నారు.

ధర్మశాస్త్రోపదేశకుని 'నా పొరుగువాడెవడ'నే ప్రశ్నకు సమాధాన మియ్యలేదు. కథచెప్పి, 'కాగా దొంగల చేతిలో చిక్కిన వానికి ఈ ముగ్గురిలో ఎవరు పొరుగువాడాయెనని నీకు తోచుచున్నది?' అని మరో ప్రశ్నవేసి, తన ప్రశ్నకు తానే సమాధానము తెలుసుకొనేలా యేసు చేశాడు.

'అతని మీద జాలిపడినవాడే' అనెను.

'నీవు వెళ్ళి ఆలాగుచేయుము' అని యేసు చెప్పెను.

ఇది యేసు చూపిన క్రొత్తకోణం. నీ పొరుగువాడెవడో తెలుసుకొనుట కాదు. నీవెవరికి పొరుగువాడవై యున్నావు? నీ స్వంత జనులకా? అక్కరలోనున్న ఎవరికైనానా! ఈ అక్కర కేవలం ధన, విద్యా, వైద్యాది సంబంధమైన సమాజిక సహాయమే కాదు. పాపము వలన సాతానుచే చిక్కుబడి, దానిచే మొత్తబడి, కొనఊపిరితో కొట్టుకొనుచున్న వారికి ఆత్మీయ సహాయముతో మెలివేయబడి యుండవలెను. అన్ని విధములైన (holistic) పరిచర్యయే నేటి, ఇక రాబోయే సహస్రాబ్ది పథకంగా క్రైస్తవసంఘం, దానిని నడిపించే యాజకబృందం గుర్తెరగాలి. ఇది యేసు చూపిన క్రొత్తకోణం.

# చందాదారుల వివరాలు

| | |
|---|---|
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 2,000 |
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 1,000 |
| శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్ | రూ. 1,000 |
| శ్రీమతి సి.హెచ్.సుభాషిణి, గుడివాడ, కృష్ణాజిల్లా | రూ. 1000 |
| శ్రీ కె. ఐజక్ ఒంగోలు, ప్రకాశం జిల్లా | రూ. 1000 |
| పేరు తెలీదు (21-2-18 తేది) బ్యాంక్ అకౌంట్ | రూ. 1000 |
| శ్రీమతి రాజ్యలక్ష్మి, భోపాల్ | రూ. 1000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 500 |
| శ్రీమతి కె.లూధియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. 500 |
| శ్రీ యం. నిర్మల్‌కుమార్, అనంతపురం | రూ. 500 |
| శ్రీ ఎ. శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్ | రూ. 500 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. 500 |
| శ్రీ ఏ. పరిశుద్ధ రాజు, నరసాపురం | రూ. 500 |
| పాస్టర్.టి.రమేష్ అబ్రాహాము, పెన్నాడ, ప.గోజిల్లా | రూ. 500 |
| శ్రీ పి. ఇమ్మానియేలు, విజయవాడ | రూ. 500 |
| శ్రీమతి గ్రేస్ మంజుల, బెంగళూర్ | రూ. 500 |
| పేరు తెలీదు (తేది.26-10-18), బ్యాంకు అకౌంట్ | రూ. 500 |
| పేరు తెలీదు (తేది12-10-17) బ్యాంక్ అకౌంట్ | రూ. 400 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ ఐ. అనిల్‌కుమార్, కాకినాడ, తూ.గో.జిల్లా | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం | రూ. 300 |
| శ్రీమతి యం. పుల్లమ్మ, కడప | రూ. 300 |
| శ్రీ బాలాజీరావు సింధియా, వైజాగ్ | రూ. 300 |
| కుమారి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. 300 |
| పేరు తెలీదు (తేది.26-11-18), బ్యాంకు అకౌంట్ | రూ. 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నజిల్లా | రూ. 200 |
| శ్రీమతి యం. అరుణకుమారి, విశాఖపట్నం | రూ. 200 |
| శ్రీ కె. యెషయా, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి. సుమలత, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి ఎన్. సరోజిని, నెల్లూరు | రూ. 200 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి సి.హెచ్. పుష్పారాణి, కాకినాడ | రూ. 200 |
| శ్రీ కె. లాజరస్, కొయ్యలగూడెం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ యం.శ్రీకర్‌కుమార్, జజ్జూరు, కృష్ణాజిల్లా | రూ. 200 |
| శ్రీ ఆర్. శ్రీనివాస్, రావులపాలె, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 200 |
| శ్రీ యం. ఐజక్, దాసన్నపేట, విజయనగరం | రూ. 200 |
| శ్రీమతి కె. హేమాబాబ్జి, భీమవరం | రూ. 200 |
| శ్రీమతి జె.డి. సుహాసిని ,రాజమండ్రి,తూ.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ సి.హెచ్.రామక్రిష్ణ, ఏలూరు, ప.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ కె.రవికుమార్, హైదరాబాదు | రూ. 200 |
| శ్రీ కె.వి.వి.రమణ, గండేపల్లి, తూ.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ యం. అబ్రాహాము, తాడేపల్లి, గుంటూరు | రూ. 200 |
| పేరు తెలీదు (తేది.7-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. 200 |
| పేరు తెలీదు (తేది.15-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. 200 |
| శ్రీ టి. మరియబాబు, గొట్టిపాడు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 200 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| యు. మేరి సలోమి, సిరివెళ్ళ, కర్నూలు జిల్లా | రూ. 200 |
| శ్రీ కె. సందీప్‌తేజ, సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. జగదీష్, మధిర, ఖమ్మం జిల్లా | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జడ్చర్ల | రూ. 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |

| | | |
|---|---|---|
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. | 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. | 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. | 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. | 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. | 150 |
| శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా | రూ. | 150 |
| శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ | రూ. | 150 |
| వి. మేరినిర్మల, మెట్రోపొలిటన్ మిషన్, విజయవాడ | రూ. | 150 |
| శ్రీ టి. మధుసూధన్, గుంటూరు | రూ. | 150 |
| పాస్టర్ బి. జెకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా | రూ. | 100 |
| **జనవరి నెలలో చందాకట్టిన వారు** | | |
| శ్రీ పి. జగదీష్, మధిర, ఖమ్మం జిల్లా | రూ. | 200 |
| శ్రీ యల్. నాగరాజు, నంద్యాల, కర్నూలు జిల్లా | రూ. | 200 |

**మనియార్డరు ద్వారా, నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము**

**బైబిల్ క్విజ్ - 43 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

1) **శ్రీమతి వై. కెజియా సత్యసారధి,** హైదరాబాదు
2) **శ్రీ పి. దేవరాజ్,** మార్కాపురం, ప్రకాశం.జిల్లా
3) **శ్రీ వెంకటయ్య,** కర్ణాటక
4) **శ్రీ పి. జగదీష్,** మధిర, ఖమ్మం
5) **శ్రీమతి సుభద్ర,** విజయవాడ, కృష్ణా జిల్లా
6) **జి. రోజమ్మ,** ప్రసాద్‌నగర్, వేటపాలెం, ప్రకాశంజిల్లా
7) **పాస్టర్ జె. జయరాములు,** కాకినాడ
8) **కె. స్వప్నికారాజ్ఞి,** మార్కాపురం, ప్రకాశం జిల్లా


## బైబిల్ క్విజ్ - 44 జవాబులు

**1.**నెమ్మది గల మేత (యిర్మీయా 25:37) **2.**షెమయా (26:20) **3.**యెకోన్యా (27:19) **4.**హనన్యా (28:15) **5.**అహాబు (29:21) **6.**30:17 **7.**ధర్మవిధి(31:33) **8.** 32:27 **9.** 33:11 **10.**లాకీషు, అజేకాయు (34:6) **11.**యెహోనాదాబు (35:6) **12.**యెహూది(36:14) **13.**ఇరీయా (37:13) **14.**యిర్మీయా (38:28) **15.**నెబూజరదాను (39:9) **16.**గెదల్యా, యోహానానుతో (40:16) **17.**అమ్మోనీయుల ( 41:15) **18.** కీడు (42:10) **19.** తహపనేసులో (43:9) **20.** ఫరోహొఫ్రను (44:30)

## ఈ నెల ప్రశ్న -ఫిబ్రవరి-2019

**మరణమంత బలవంతమైనది ఏది?**

(పరమగీతము) (రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేదీ లోపు మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కీడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.125/-లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**జనవరి నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**

జవాబు : విస్తారముగా విద్యాభ్యాసము

(ప్రసంగి 12:12)

1) శ్రీమతి. వై. కెజియా సత్యసారధి, హైదరాబాద్ 2) శ్రీ. టి. రమేష్ అబ్రహామ్, పెన్నాడ ప.గో జిల్లా 3) శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా 4) శ్రీ.పి. జగదీష్, మధిర, ఖమ్మం 5) పాస్టర్ జె. జయరాములు, కాకినాడ

### చందాదారులకు జన్మదిన ప్రకటనలు ఉచితం

మీ లేదా మీ కుటుంబ సభ్యుల యొక్క 5వ తేదీ తర్వాత తేదీలలోని సందర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే ఫుల్ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.



# అక్షరయజ్ఞం

## బైబిల్ క్విజ్ - 45

(యిర్మీయా 45 నుండి 52 వరకు
విలాపవాక్యములు
యెహెజ్కేలు 1 నుండి 7వరకు)



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. బారూకు ఎవరి కుమారుడు? (యిర్మియా 45అ)
2. ఎవరు అవమానపరచబడును? (46అ)
3. కఫ్తోరు ద్వీపశేషులు ఎవరు? (47అ)
4. దేనిలో నీళ్లు సహితము ఎండిపోయెను? (48అ)
5. నీ----- నిన్ను మోసపుచ్చెను. పూరించుము (49అ)
6. ఎవరు తొట్రిల్లి కూలుదురు? (50అ)
7. గ్రంథము చదివిన తరువాత రాయి కట్టి ఏ నదిలో వేయమని యిర్మీయా శెరాయాతో చెప్పెను? (51అ)
8. యెహోయాకీనును బందీగృహము నుండి బయటకు తెప్పించిన బబులోను రాజు ఎవరు? (52అ)
9. "యెహోవా న్యాయస్థుడు" రిఫెరన్స్ ఏమిటి? (విలాపవాక్యములు 1అ)
10. నీ ----ను విశ్రమింపనియ్యకుము పూరించుము? (2అ)
11. "నా జీవమును విమోచించితివి" రిఫెరన్స్ ఏమిటి? (3అ)
12. "నీ పాపములను ఆయన వెల్లడిపరచును" రిఫెరెన్స్ఏమిటి? (4అ)
13. ----- మా హృదయమును విడిచిపోయెను. పూరించుము? (5అ)
14. యెహెజ్కేలు ఎవరి కుమారుడు? (యెహెజ్కేలు 1అ)
15. "వారి మాటలకు భయపడకుము" రిఫెరెన్స్ ఏమిటి? (2అ)
16. నీ నుదురు చెకుముకి రాతి కంటె కఠినముగా ఉండు ---- వలె చేసెదను. పూరించుము (3అ)
17. ----- కొల చొప్పున త్రాగుచు విస్మయమొందెదరు. పూరించుము (4అ)
18. కుమారులు ఎవరిని భక్షింతురు?(5అ)
19. దేశము ఏ అరణ్యము కంటె నిర్జనముగా చేయబడును? (6అ)
20. ఎవరు ధర్మశాస్త్ర జ్ఞానులు కాకపోయిరి? (7అ)

**గమనిక :**– మీ జవాబులను **SMS/Whatsapp**ద్వారా కూడా పంపవచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"బైబిల్ క్విజ్-45"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి "నా దూత" (బాప్తిస్మమిచ్చు యోహాను కథ) అను పుస్తకము (వెల రూ. 50/-) లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

## ప్రకటన

**క్రైస్తవ కథలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరడమైనది. ఆసక్తి గలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. ఉత్తమ కథకు నగదు బహుమానం వుంటుంది. క్రైస్తవకథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.**